## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డీసీపీ రాజేష్




16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 27, జూన్ 2023 | 16 పేజీలు




## వానాకాలం వ్యవసాయ
# పనులు ప్రారంభం

విత్తనాలు చల్లే పద్ధతికి ప్రాధాన్యత

నారుమళ్లు సిద్ధం చేస్తున్న రైతులు

జిల్లాలో సాగు ప్రణాళిక ఖరారు

రైతుబంధు సాయం కింద రూ. 317.28 కోట్లు విడుదల

ప్రభాతవార్త, సూర్యాపేట

తొలకరి పలకరించింది. మృగశిర కార్తె ప్రవేశించిన 10 రోజుల తరువాత తొలకరి పలకరించడంతో రైతులు ఏరువాక ప్రారంభించారు. వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. నార్లు పోసేందుకు నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. నార్లు చేతికి వచ్చే సరికి నెల రోజుల సమయం పట్టనున్నందున వాతావరణ పరిస్థితులను బట్టి నార్లు పోస్తున్నారు. గత రెండు రోజుల నుండి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్నుతున్నారు. ఈసారి తొలకరి వర్షాలు ఆలస్యం కావడంతో వ్యవసాయ భూముల్లో జీలుగు విత్తనాలు చల్లలేదు. అదును దాటడంతో నేరుగా నార్లు పోస్తూ వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టారు. కంది, పెసర కూడా ఎక్కడా సాగు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అదునులో వర్షాలు కురవకపోవడంతో మెట్ట పంటలైన కంది, పెసర సాగుకు రైతులు ముందుకు రావడం లేదు. నష్టపోతామేమోనని ఆందోళన

2లో...

## పోడు భూముల చట్టం తెచ్చింది కాంగ్రెస్

- అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ
- నిరుద్యోగులకు రూ. 4 వేలు నిరుద్యోగ భృతి
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి విక్రమార్క



2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట

డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రధానిగా, యుపిఎ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలు, అడవి బిడ్డల కోసం పోడు భూముల చట్టం తీసుకువచ్చిందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ చట్టాలను బిఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తుందని, ఆదివాసీల హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. పోడు భూముల సాగుకై ఆదివాసీలకు హక్కులు లేకుండా చేస్తే సహించేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూములపై ఆదివాసీలకు హక్కులను ధారాదత్తం చేసే నిర్ణయాలను తీసుకుంటామన్నారు. ఎవరు అడ్డుపడినా అమలు చేసి

## ఏసీ సిలిండర్ పేలి
# ఇద్దరు మృతి

ప్రమాదంలో చెల్లాచెదురుగా పడిన శరీరభాగాలు



2లో...

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని బర్కత్‌పుర కాలనిలో ఏసీ సిలిండర్ పేలి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పట్టణంలోని న్యూస్టాక్ ఫ్రూట్ కంపెనీ స్టోరేజ్‌లో ఏసి గ్యాస్ సిలిండర్ మారుస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. స్టోరేజి కంపెని నిర్వాహకుడు షేక్ కలీం (42), కంపెనిలో పని చేస్తున్న డ్రైవర్ సాజిద్ (35) నైట్రోజన్ గ్యాస్ సిలిండర్ మారుస్తున్న క్రమంలో పేలడంతో ఇద్దరు

## వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

చెందుతున్నారు. ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలోపు నాట్లు వేయడం పూర్తిగావిస్తారు. ఈలోపు ఆశించిన వర్షాలు కురిసి ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేస్తారనే నమ్మకంతో వానాకాలం వ్యవసాయ పనుల్లో భాగంగా నార్లు పోస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద ఎక్కువ శాతం నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు బయట అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసుకుని సిద్దంగా ఉంచుకున్నారు. మరో వైపు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత యాసంగిలో అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ వానాకాలంలోనైనా అదునులో వర్షాలు కురిసి పరిస్థితులు అనుకూలిస్తే ఆశించిన దిగుబడి పొందవచ్చని అనుకుంటున్న రైతులకు నిరాశే ఎదురైంది. ఇప్పుడిప్పుడే రుతుపవనాలు విస్తరించడంతో వాతావరణం చల్లబడి రెండు రోజులుగా అక్కడక్కడా వర్షాలు పడుతుండడంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు అంకురార్పణ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ వానాకాలం సాగు ప్రణాళికను కూడా ఖరారు చేసింది. జిల్లాలో 6,32,280 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యేలా అంచనా వేశారు. ఎక్కువగా 4,65,000 ఎకరాల్లో వరి సాగు కానున్నట్లు అంచనాలు రూపొందించారు. గత ఏడాది కంటే ఈ వానాకాలంలో 16,315 ఎకరాల్లో అధికంగా పంటల సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు. సాగులో మొదటి స్థానంలో వరి నిలవగా 1,12,000 ఎకరాలతో పత్తి రెండవ స్థానంలో ఉందని అధికారులు అంటున్నారు. మొక్కజొన్న, కంది, పెసర, వేరుశెనగ, మిర్చి, ఆయిల్‌ఫామ్, పండ్లు, కూరగాయలు తదితర పంటలు కూడా సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా తయారు చేసింది. సమృద్ధిగా తేమ ఉంటే పత్తి విత్తనాలు విత్తవచ్చని అధికారులు అంటున్నప్పటికీ రైతులు మాత్రం ధైర్యం చేయడం లేదు. నష్టపోతామేమోనని వెనుకంజ వేస్తున్నారు. ఇదిలా ఉండగా రైతులు విత్తనాలు చల్లే పద్ధతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. నారుమళ్లు పోసి నాట్లు వేయడం వలన పెట్టుబడి పెరుగుతుందనే భావనతో రైతులు విత్తనాలు చల్లే పద్ధతికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయ



బోర్లు, బావులు, సాగర్ ఎడమ కాలువ కింద వరి సాగు చేసే రైతులు చల్లే పద్దతికి ప్రాధాన్యత ఇవ్వడం వెనుక వ్యవసాయ శాఖ అధికారుల కృషి కూడా ఉంది. గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ పద్దతి అనుసరిస్తే కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పది రోజులు ముందుగా వరి కోతలు కోయవచ్చని రైతులు అంటున్నారు. ప్రయోజనాలు ఉన్నందున విత్తనాలు ఎదజల్లేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. కాగా ప్రభుత్వం ఈ వానాకాలం పెట్టుబడి సాయం కింద రైతుబంధు కూడా ముందే ఇస్తుంది. ప్రతి సంవత్సరం వ్యవసాయ పనులు ప్రారంభించిన తరువాత రైతుబంధు సాయం రైతుల ఖాతాల్లో జమయ్యేది. ఈ సారి మాత్రం వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభ సమయంలోనే జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాకు రూ. 317.28 కోట్లు రైతుబంధు పథక సాయం మంజూరైన సంగతి తెలిసిందే. 2,89,172 మంది రైతులకు లబ్ది చేకూరనుంది. జిల్లాలోని 6.34 లక్షల ఎకరాలకు గాను ఎకరానికి రూ. 5 వేల చొప్పున సోమవారం రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభమైంది. దీంతో రైతులు సకాలంలో పెట్టుబడి పెట్టుకునే అవకాశం కలిగింది. జూన్ 18 వరకు పట్టాలు చేయించుకుని పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన వారికి ప్రభుత్వం రైతుబంధు పొందే అవకాశం కల్పించింది. ముందుగా సన్న, చిన్నకారు రైతులకు రైతుబంధు కింద సాయం ఖాతాల్లో జమ అవుతుంది. తరువాత ఐదెకరాలు దాటిన రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయం ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏది ఏమైనప్పటికీ రెండు, మూడు రోజుల్లో వానాకాలం వ్యవసాయ పనులు మరింత ఊపందుకోనున్నాయి.

## పోడు భూముల చట్టం తెచ్చింది కాంగ్రెస్



మొదటి పేజీ తరువాయి

తీరుతామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి అడవి బిడ్డలకు, గిరిజన కుటుంబాలకు పోడు భూమి పట్టాలిస్తామని మోసం చేస్తున్నారన్నారు. ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సోమవారం చివ్వెంల మండలంలోకి ప్రవేశించింది. బీబీగూడెం, కొండలరాయనిగూడెం, మున్యానాయక్ తండా, రావితండా తదితర గ్రామాల్లో పాదయాత్ర కొనసాగింది. చివ్వెంల మండలం కొండలరాయనిగూడెంలో శతాధిక వృద్దురాలు మరియమ్మతో ఆయన మాట్లాడారు. నాటి నిజాం రజాకార్లు చేపట్టిన భయానక పరిస్థితులను సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు ఆమె వివరించారు. పెద్ద ఎత్తున జనం తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. తండా వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. కోలాటాల ప్రదర్శన ఆకట్టుకుంది. పలువురు మహిళలు మున్యానాయక్ తండాలో సీఎల్పీ నేతకు రొట్టెలు తయారు చేసి ఆహారంగా అందజేశారు. యాత్ర సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆట పాటలు, కోలాటాలతో పాదయాత్ర కొనసాగింది. రొట్టెలు తింటున్న సమ్యంలో జనమంతా భట్టి చుట్టూ గుమిగూడారు. సమస్యలను విన్నవించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉదోగాలు ఇవ్వలేదని, నిత్యావసర వస్తువులు. గ్యాస్ ధరలు కొండెక్కినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండు గదుల ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు, నిరుపేద కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ రెండు గదుల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతామన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పై పెట్టుకున్న ఆశలు వమ్ము చేయమన్నారు. ఎస్‌ఆర్‌ఎస్‌పి కాలువను ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ హయాంలోనే ఈ కాలువలను నిర్మించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా డాక్టర్ వైస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు జలయజ్ఞంలో భాగంగా నిర్మించిన కాకతీయ కాలువ ఎక్స్‌టెన్షన్ ఫేజ్ - 2 ద్వారా నీళ్లు వస్తున్నాయని తెలియజేశారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ గ్రీవెన్స్ డే

### గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులు పరిశీలించిన జిల్లా ఎస్పి కె. అపూర్వరావు

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరు చేయడం లక్ష్యంగా ప్రజాసమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుని యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## తుంగతుర్తికి బస్సులు ఏవి? అనే వార్తకు స్పందించిన ఆర్టీసి అధికారులు

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త :** తుంగతుర్తికి బస్సులు ఏవి? అనే వార్తకు ఆర్టీసి అధికారులు స్పందించారు. ఈ మేరకు అధికారులు ప్రయాణికుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గంటకు సూర్యాపేట నుండి తుంగతుర్తికి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన బస్సు బయలుదేరు వేళలు చార్ట్‌ను కూడా విడుదల చేశారు. సూర్యాపేట నుండి కోడూర్ మీదుగా ఉదయం 6 గంటలకు వెలుగుపల్లి మీదుగా తుంగతుర్తికి 7 గంటలకు, మానాపురం 7.30లకు, తూర్పుగూడెంకు 8 గంటలకు వెలుగుపల్లి మీదుగా తుంగతుర్తికి 9.30కి, తూర్పుగూడెంకు 11.15కు వెలుగుపల్లి మీదుగా తుంగతుర్తికి 12.15, 1.30, 2.30 తూర్పుగుడెంకు 4.30, కోడూరు 4.15, సంగెం-జగద్గిరిగుట్ట 3.00కు, వెలుగుపల్లి మీదుగా తుంగతుర్తికి 6.15కు, మానాపురం 7.00కు బస్సులు నడపనున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ తెలిపారు. ఈ మేరకు ప్రజలు ఆర్టీసి బస్సులను ఆదరించాలని కోరారు.

## ఏసీ సిలిండర్ పేలి ఇద్దరు మృతి

మొదటి పేజీ తరువాయి

చెందారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరి శరీరభాగాలు చెల్లాచెరుగా పడిపోయాయి. ఖలీం, సాజిద్‌లు ఫ్రూట్స్‌ను మగ్గపెట్టేందుకు ఏర్పాటు చేసిన రూమ్‌లో సిలిండర్ మారుస్తుండగా ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి నల్లగొండ ఏఆర్ అడిషనల్ ఎస్పి హనుమంతరావు, డిఎస్‌పి నర్సింహ్మారెడ్డి ప్రమాద వివరాలు తెలసుకున్నారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించారు. స్థానికులతో చెల్లాచెదురుగా పడిపోయిన మృతుల శరీర భాగాలు ఒకచోటుకు చేర్చి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ప్రమాదం చుట్టు పక్కల వారిని భయాందోళనలకు గురి చేసింది. ప్రమాద స్థలానికి ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రజియొద్దిన్, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత పిల్లి రామరాజుయాదవ్‌లు చేరుకుని ప్రమాద తీరును తెలుసుకున్నారు.

**ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిగ్భ్రాంతి:**
నల్లగొండ జిల్లా కేంద్రంలో న్యూ ఫ్రూట్స్ కంపెని కోల్డ్ స్టోరేజిలో ఏసి గ్యాస్ సిలిండర్ పేలి నిర్వాహకుడు షేక్ కలీం, పని చేస్తున్న డ్రైవర్ సాజిద్‌లు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.







# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

*మునగాల, జూన్ 26 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని నర్సింహా పురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని దుండగులు మద్యం సేవించి, టాయిలెట్ డోర్‌ను ధ్వంసం చేయడంతో పాటు మద్యం సీసాలను పగులకొట్టిన నిందితులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలను ఆయన గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఆకతాయిల వికృత చేష్టల వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం మన ఊరు - మన బడిలో నిధులు కేటాయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుంటే ఆకతాయిలు అసాంఘిక చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. పాఠశాలకు డైరెక్ట్ పైప్‌లైన్ కనెక్షన్ కలిపి పూర్తి స్థాయిలో నీటిని అందించాలని, అదే వింగా పాఠశాల ఆవరణలో



ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంతారావు వెంకటాచారి, గ్రామ పెద్దలు బొమ్మ చిన్న వెంకన్న, అల్లి చిన్నరామయ్య, చెర్వుపల్లి శ్రీనివాస్, అల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి జాతర

*నడిగూడెం, జూన్ 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో యాదవులు సోమవారం గంగమ్మ తల్లి జాతరను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ వీధుల్లో బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా గంగమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. యాదవుల సంప్రదాయం ప్రకారం పూజా కార్యక్రమాలు చేపట్టారు. యాదవులు మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీరాలని, వర్షాలు బాగా కురిసి పంటలు మంచిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, యాదవులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. గ్రామం సుభిక్షంగా, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కోదాడ బిఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు తదితరులు జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో మాదిగలకు అధిక శాతం సీట్లు కేటాయించాలి

*కోదాడ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న ఎన్నికల్లో మాదిగల జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు 13 ఎమ్మెల్యే, 2 ఎంపి సీట్లు కేటాయించాలని టిఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతా బాబు మాదిగ అన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం ముందు టిఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఈ నెల 30న హైద్రాబాద్‌లో జరిగే రాజ్యాధికారంలో మేమెంతో మాకు అంత వాటా బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు తక్షణమే రూ. 2 వేల పెన్షన్ ప్రకటించి ప్రతి నియోజకవర్గానికి 10 వేల మందికి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్న దళితులు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 10 లక్షలు సహాయాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంది ఏసు, పిడమర్తి బాబూరావు, సోమపంగు వెంకయ్య, పంది వేణు, కర్ల సతీష్, శ్రీకాంత్, గోపి, చింటు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శిక్షణను ఉపయోగించుకోవాలి

*నడిగూడెం, జూన్ 26 ప్రభాతవార్త*



కార్మిక శిక్షణను ఉపయోగించుకోవాలని రత్నవరం సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో సోమవారం సిఎస్‌సి సెంటర్ విఎల్‌ఈ మేకల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణను ఆమె ప్రారంభించి మాట్లాడారు. 18-44 సంవత్సరాల్లోపు వారికి 15 రోజులు శిక్షణ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజుకు ఒక్కొక్కరికి రూ. 300 స్కాలర్‌షిప్ ఇవ్వడంతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్మికుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారు శోభారాణి, అరుణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

*కోదాడ రూరల్, జూన్ 26 ప్రభాతవార్త*

పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసశర్మకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, బకాయి పడిన రెండు కరువు భత్యాల వాయిదాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పిఆర్‌సి కమిటీని వేయాలని, కమ్యూటేషన్ కాలాన్ని 12 సంవత్సరాలకు కుదింపు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాలన్నారు. ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు.



వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణం, జీవన వ్యయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పెన్షనర్ల కనీస పెన్షన్ రూ. 30 వేలు ఉండేలా విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై. లక్ష్మీనర్సయ్య, ఒరుగంటి సత్యనారాయణ, చిగురుపాటి వరప్రసాదరావు, గడ్డం నర్సయ్య, భ్రమరాంబ, లక్ష్మీరాజ్యం, తిరుపతమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు హౌజింగ్ సొసైటీలో సభ్యత్వం పొందాలి

*కోదాడ రూరల్, జూన్ 26 ప్రభాతవార్త*



జర్నలిస్టులు హౌజింగ్ సొసైటీలో యూనియన్లకు, రాజకీయాలకు సంబంధం లేకుండా అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి విలేకరి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవచ్చని జర్నలిస్టు కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ కమిటీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన హౌసింగ్ సొసైటీ కోదాడ జర్నలిస్టులదేనన్నారు. సొసైటీలో పార్టీలకు, యూనియన్లకు అతీతంగా అక్రిడేషన్ కలిగి ఉన్న వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం, శ్రేయస్సు కోసం సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు పడిశాల రఘు, కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు హరికిషన్‌రావు, డైరెక్టర్లు పల్లా రామకృష్ణ, మల్లికార్జున్, పూర్ణచందర్, కుడుముల సైదులు, షేక్ నజీర్, లక్ష్మణ్, రమేష్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణ, వెంకన్న, లింగయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న రాములు మృతికి నివాళులర్పించిన దైద

*నకిరేకల్, జూన్ 26 ప్రభాతవార్త :*



నకిరేకల్ మున్సిపాలిటీలోని 17వ వార్డుకు చెందిన వంటెపాక చిన్న రాములు మృతి చెందడంతో సోమవారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గార్లపాటి రవీందర్‌రెడ్డి, వంటెపాక వెంకటేశ్వర్లు, గోసుకొండ రమేష్, బట్టు పృధ్విరాజ్, వంటెపాక సతీష్ ఉన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, జూన్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, బకాయి పడిన మూడు కరువు భత్యాల వాయిదాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రత్యేకంగా పెన్షనర్స్‌కు డైరెక్ట్ రేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో రూ. 398 వేతనంతో పనిచేసి పదవీ విరమణ పొందిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి సర్వీస్‌ను, పెన్షన్‌ను లెక్కించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కోశాధికారి ఇబ్రహీం, రాములు, బాలాజీ, హబీబుద్దీన్, శాస్త్రి, వీరయ్య, వెంకన్న, గురులింగం, మంగమ్మ పాల్గొన్నారు.



## నీటి సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, జూన్ 26 (ప్రభాతవార్త)

సూర్యాపేట మండలంలోని ఇమాంపేట 95 ఎంఎల్‌డి నీటి శుద్ధి కేంద్రం పరిధిలో అవంతిపురం నుండి ఇమాంపేట పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపడుతున్న కారణంగా ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు మంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ సబ్ డివిజన్ అధికారి సోమవారం తెలిపారు. ఇమాంపేట 95 ఎంఎల్‌డి నీటి శుద్ధి కేంద్రం పరిధిలో గల కోదాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు విషయాన్ని గమనించి ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## ఘనంగా ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి వేడుకలు

కోదాడ రూరల్, జూన్ 26 (ప్రభాతవార్త)



ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి సందర్భంగా సోమవారం బిఎస్పీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ కొండా భీమయ్యగౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాలె చంటి, వెంపటి నాగమణి, పాతకొట్ల శ్రీను, కాంపాటి శ్రవణ్, నేలమర్రి శ్యామ్, గోపాలస్వామి యాదవ్, కొండా ఉపేందర్‌గౌడ్, నాగయ్య, సురేందర్, ఇర్మియా, మన్మధుడు, కలకొండ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు నడపాలని విద్యార్థుల ధర్నా

నడిగూడెం, జూన్ 26 (ప్రభాతవార్త)



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌కు వెళ్లేందుకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నందున బస్సుల సంఖ్యను పెంచాలని సోమవారం విద్యార్థులు గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఒకే బస్సులో 250 మంది విద్యార్థులు నిత్యం పాఠశాలకు, కళాశాలకు వచ్చి వెళ్తుంటారు. విద్యార్థులు ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉండడంతో మరో బస్సును పాఠశాల సమయానికి నడపాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో లోకేష్, వేణు, దేవేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 62 దరఖాస్తులు

(ప్రభాతవార్త, సూర్యాపేట



కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 62 దరఖాస్తులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. 62 దరఖాస్తుల్లో తహసీల్దార్ 22, ఆర్డీవో సూర్యాపేట 7, డిఆర్‌డివో 4 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలకు సంబంధించి 29 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సురేష్‌కుమార్, ఇంచార్జి డిఆర్‌వో రాజేంద్రకుమార్, కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొదటి తారీఖునే పెన్షన్ చెల్లించాలి

(ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ప్రతి నెలా మొదటి తేదీనే పెన్షన్ అందజేయాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రెండు డిఏలను మంజూరు చేయాలని, కార్పోరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందించాలని, రెండవ పిఆర్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజంలో రిటైర్డ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో పెన్షన్ రాకపోవడంతో కనీసం మెడిసిన్ తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రవీందర్‌రెడ్డి, రాంబాబు, దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని వెంకటేశ్వర్లు, నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కృపాకర్‌రెడ్డి, గట్ల సోమయ్య, సదాశివరావు, రామ్‌రెడ్డి, వీరభద్రయ్య, వీరయ్య, లింగారెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

కోదాడ టౌన్, జూన్ 26 (ప్రభాతవార్త)

జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, స్టేషనరీ అమ్ముతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చందర్‌రావు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్ ఫీజులను నియంత్రించే సమగ్రమైన చట్టం తేవాలన్నారు. ధనార్జనే ధ్యేయంగా టెక్నో, ఈ టెక్నో పేర్లతో కొత్త కొత్తగా ప్రచారం చేసి తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని, ఆకర్షణీయమైన పేర్లు కాకుండా కామన్ పేర్లు మాత్రమే పెట్టాలన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్పోరేట్ విద్యా సంస్థల పుస్తకాలు, యూనిఫామ్‌ల పేరుతో ప్రత్యేకంగా రూమ్‌లలో పుస్తకాలు పెట్టి ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు వేల రూపాయలు వసూలు చేసు న్నారన్నారు. నిబంధనలు బేఖాతరు చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధు, నందు, గోపి, లోకేష్, భాను, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల సంతాపం

నడిగూడెం, జూన్ 26 (ప్రభాతవార్త)

మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి వెంకట్రావమ్మ దశదినకర్మలో కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, అనంతుల మహేష్, గుండు విజయరామారావు, దున్నా ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

అనంతగిరి, జూన్ 26 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో అదనపు పల్లె ప్రకృతి వనంకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 778లో స్థలాన్ని అదనపు పల్లె ప్రకృతి వనానికి కేటాయించగా గ్రామానికి చెందిన మర్రి వెంకన్న, మర్రి వీరబాబులు ఆక్రమించుకున్నారన్నారు. నిత్యం ప్రభుత్వ పనులకు ఆటంకం కల్పిస్తూ వాగ్వివాదానికి దిగుతున్నారన్నారు. వెంటనే స్థలాన్ని సర్వే చేయించి రెవిన్యూ రికార్డుల ప్రకారం స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని ఆయన కోరారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

మునగాల, జూన్ 26 (ప్రభాతవార్త)



అమరుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సభ్యులు సోమపంగు కిరణ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్మించిన స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటంలో చురుగ్గా పాల్గొని అసువులు బాసిన కిరణ్ ఆశయసాధనకు పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట గోపి, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, రాపోలు సూర్యనారాయణ, సైదా, జూలకంటి కొండారెడ్డి, మారం వెంకటరెడ్డి, మారం ఉదయమ్మ, ఉబ్బపల్లి సత్యనారాయణ, జూలకంటి కరుణాకర్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాసరెడ్డి, శరబంద, ఈదమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగేంద్ర నాయుడు

(ప్రభాతవార్త, సూర్యాపేట

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన నాగేంద్ర నాయుడు ఎన్నికయ్యారు. సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు,



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్రనాయుడు మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు గాను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాం చందర్‌కు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తెలుగు యువత కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త*



పంట రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్‌తో స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో వందలాది మంది రైతన్నలతో దాదాపు గంటన్నరసేపు ధర్నా నిర్వహించడం జరిగింది. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సూపరిండెంట్ ప్రభాకర్‌కు ఇవ్వడంజరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే పంటల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణిలో ఉన్న అనేక లోపాలను, 47 తప్పులనుసవరించి రైతులను ఇబ్బందుల నుండి ఆదుకోవాలని కోరారు. పోడు భూములు రైతులు 30, 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్న వాస్తవ పోడు రైతులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లావుల రాములు మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టాలని, కల్తీ విత్తనాలు అమ్మేవారిపై పిడి యాక్ట్ పెట్టాలని, రాష్ట్రంలో అనేక చోట్ల కల్తీ విత్తనాలను గుర్తించి పట్టుకుంటున్నప ్పటికీ ఎక్కడ పిడి యాక్ట్ పెట్టలేదని, తక్షణమే పిడి యాక్ట్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షతన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, సబ్ ్సడిపై రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలని, ట్రాక్టర్ ఉన్న రైతులకు సబ్ ్సడిపై పుల్ వీల్స్, ఆఫ్‌వీల్స్, కల్టివేటర్, పట ్లర్ అందించాలని కోరారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని వారన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసార పరీక్షలు చేసి కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, మామిడి నర్సయ్యా, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, చిలక రాజు శ్రీనివాస్, అమరారపు పున్నయ్యా, జడ వెంకన్న, పి.వెంకటరెడ్డి, సోమగాని కృష్ణ, ఎల్లావుల ఉమ, సుందరి పద్మ, కందుల వెంకటేశ్వర్లు, అంబటి భిక్షంనాయుడు, మామిడి నర ్సయ ్య, వాసుదేవరావు, చిన్నగాని సైదులు, కత్తి శ్రీనివాసరెడ్డి, కడియాల అప్పయ ్య, కోటిరెడ్డి తదితరులు పాల్ ్గన్నారు.

# గోదాం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

*హుజూర్‌నగర్ జూన్ 26 ప్రభాతవార్త*



మండలంలోని వేపలసింగారం గ్రామంలో రూ.38లక్షల వ్యయంతో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంనిర్మాణ పనులను ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఊరె రాధాకృష్ణతో కలిసి హుజూర్‌నగర్ జడ ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత ్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తుందన్నారు. రైతుల కోసం ధాన్యం కొనుగోలుకేంద్రాల ఏర్పాటు, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయ ట్రాక్టర్లపై పన్ను రద్దు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్ ్తందని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతాంగానికి క్రాప్‌లోన్ ్స తోపాటు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలనుమంజూరు చేయించారని అన్నారు. వేపలసింగారం గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సహకారంతో నిర్మిస్తున్న గోదాం నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్‌లో సహకార సంఘం చేపట్టే అన్ని అభివృద్ధి కార్య క్రమాలకు ఎమ్మెల్యే తోడ్పాటు తప్పక ఉంటుందని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ సారెడ్డి సీతారాంరెడ్డి, సీఈవో చీకూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి



*మఠంపల్లి జూన్ 26 ప్రభాతవార్త*

అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్ట్‌కు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని సోమవారం పలువురు జర ్నలిస్టులు తహసిల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సుజిత్‌కుమార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులది ప్రముఖమైన పాత్ర అని, జర్నలిస్టుల సేవలు మరువ లేనివని, ఎన్నో సంవత్సరాలుగా పత్రికారంగంలో పని చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికిఇంటి స్థలాలను కేటాయించాలని కోరారు. ఎటువంటి జీత భత్యాలు లేకుండా ప్రజాసేవ కోసం పని చేస్తున్న వారికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించే విధంగా అధికారులు తగు చర ్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో వస్కుల రామయ్యా, రవీందర్‌నాయక్, పాండునాయక్, శివారెడ్డి, సుధాకర్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఎఫ్ఎల్‌సి : ఇంచార్జి కలెక్టర్

*ప్రభాతవార్త, సూర్యాపేట*

జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్దేశించిన సమయానికి ఎఫ్ఎల్‌సి విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ యంత్రాలను పటిష్టంగా ఎఫ్ఎల్‌సి పూర్తి చేయడం జరిగిందని, జూన్ 12 నుండి 25 వరకు జరిగిన ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సి నిర్వహణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు 2514, కంట్రోల్ యూనిట్లు 1948, వివిప్యాట్స్ 1915 జిల్లాకు రావడం జరిగిందని, ఈ నెల 12 నుండి 25 వరకు బ్యాలెట్ యూనిట్లు 2465, కంట్రోల్ యూనిట్లు 1941, వివిప్యాట్స్ 1893 ఎఫ్ఎల్‌సి చేశామన్నారు. పరిశీలనలో భాగంగా బ్యాలెట్ యూనిట్లు 49, కంట్రోల్ యూనిట్లు 7, వివిప్యాట్స్ 22లను డిఫాల్టుగా గుర్తించడం జరిగిందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పఠశాలల్లో పఠనోత్సవం

*నడిగూడెం, జూన్ 26 ప్రభాతవార్త*



విద్యార్థులు ధారాళంగా చదవాలనే ఉద్దేశ్యంతో పఠనోత్స వ కార్యక్రమాన్ని విద్యాశాఖ ప్రవేశపెట్టింది. సోమవారం తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పఠనోత్స వాన్ని నిర్వ హించారు. పలు పాఠశాలల్లో కార్య క్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్స య్య మాట్లాడుతూ నేర్చుకున్న పాఠాలను ప్రతి విద్యార్థి ధారాళంగా చదవాలన్నారు. చదవడం రాకపోతే నష్టపోతారన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శరత్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని సాయి ద్వారకాపురి కాలనీకి చెందిన సంగిశెట్టి సహదేవులు కుమార్తె మిర్యాల స్వాతి ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది. గత వారం హైద్రాబాద్, బంజారాహిల్స్‌లోని ఫెర్నాండెజ్ ఆసుపత్రిలో డెలివరీ కాగా చిన్నారులను ఆసుప త్రి వారు ఎన్ఐసీయులో అబ్జర్వేషన్‌లో ఉంచారు. కాగా సోమవారం తల్లి, ముగ్గురు పిల్లలతో చిట్యాలలోని అమ్మగారిల్లు చేరుకుంది.

# సమస్యల పరిష్కారానికి వినతి

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*



రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం చిట్యాల మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ సమస్యల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి విన ్నవించుటకు చిట్యాల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం గౌరవాధ్యక్షుడు వీరమళ్ల లింగయ్యా, మండల అధ్యక్ష, కార్యదర్శులు వేలిపల్లి సుదర్శన్ గుప్త, కందిమళ్ల కృష్ణారెడ్డి, కోశాధికారి కె. నారాయణరావు, సుధాకర్‌రావు, పిశాటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం తహసీల్దార్ జె. శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. చిట్యాల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని కోరారు. అదే విధంగా చిన్నకాపర్తి, నేరడ, ఉరుమడ్ల తదితర గ్రామాల్లో ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం భూమి కొనుగోలు చేసినా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే పేదలకు పంపిణీ చేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, కోనేటి రాములు, రూపని ఇద్దయ్యా, దూడల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షాహు మహారాజ్ జయంతి

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త*

మున్సిపాలిటీలో సాహు మహరాజు 149వ జయంతి ఉత్స వాలను బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, జిట్టా నరసింహరాజు, పాల భవాని, ఉండ్రాతి ఎల్లయ్యా, గాదె ఎల్లేష్, సుక్క నర్సింహ, బోయ అభినవ్, జిట్ట లింగస్వామి, నకిరేకంటి శేఖర్ తదితరులు ఉన్నారు.

# వెలిమినేడు పాల సంఘం ఎన్నికలు నిర్వహించాలని ధర్నా

చిట్యాల రూరల్, జూన్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలోని నల్లగొండ – రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీ సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్యతో పాటు ఆ సంఘం ప్రస్తుత ఏడుగురు డైరెక్టర్లు, పాడి రైతులు పాల సంఘం కార్యాలయం ఎదుట సోమవారం ప్లకార్డులను ప్రదర్శిస్తూ ధరా ్న నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు, పాడి రైతులు మాట్లాడుతూ సహకార సంఘం బైలా నిబంధనల ప్రకారం ప్రతి ఏడాది సంఘానికి ఖాళీ అయిన డైరెక్టర్ల స్థానాలకు జూన్ నెలలో ఎన్నికలు నిర్వహించి అనంతరం డైరెక్టర్ల అందరి సమక్షంలో నూతన చైర్మన్‌ను ఎన్నుకుంటారు. గతేడాది గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించ లేదన్నారు. ప్రస్తుత చైర్మన్ నిర్లక్ష్యంగా వ్యవ



హరిస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా సంఘం కార్యాలయంలో ఉండాల్సిన రికార్డులను తీసుకుపోయిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వెంటనే ఎన్నికలను నిర్వహించాలని ఆ సంఘం కార్య దర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ చైర్మన్ కర్నాటి మల్లారెడ్డి, డైరెక్టర్లు మారగోని యాదయ్య, దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మేడగోని అంజయ్య, ఏర్పుల నరసింహ, మద్దెపురం లింగస్వామి, ఏనుగు చంద్రకళ, పాడి రైతులు చీమల శ్రీనివాస్, ఉంగరాల పటేల్, ఆరూరి శంభయ్య, నెల్లికంటి నరసింహ, చిరగోని లింగయ్య, మిర్యాల సత్తయ్య, దేశబోయిన మల్లేష్, గోలి యాదయ్య, ఎల్లంల కిష్టయ్య, ఆవుల భిక్షమయ్య, అంజిరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు బంటుగూడెం - నర్సింహులగూడెం రోడ్డుకు మోక్షం

### ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు

నిడమనూరు, జూన్ 26 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముప్పారం రోడ్డు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. అధ్వాన్న రోడ్డుతో ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్న ప్రజలు, ప్రయా ణీకులకు బ ంటువారిగూడెం – నర్సి ంహులగూడెం రోడ్డు నిర్మాణం తో ఊపిరి పీల్చు కున్నారు. గత కొంత కాలంగా రోడ్డు మరమ్మ త్తులకు గురి కాగా ప్రభుత్వం రోడ్డు మరమ ్మత్తులకు నిధులు మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణ పనుల్లో స్తబ్దత ఏర్పడింది. ఎట్టకేలకు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ చొరవతో సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనులకు చొరవ చూపినందుకు గాను ఎమ్మెల్యే భగత్‌కుమార్‌కు ఎంపిపి బొల్లం జయమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, సర్పంచ్ అల్లం శ్రీను, దేవాలయ కమిటీ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణలు ధన్యవాదాలు తెలిపారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నిడమనూరు, జూన్ 26 ప్రభాతవార్త



పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ రషీద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, బకాయి పడిన రెండు కరువు భత్యాల వాయిదాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పిఆర్‌సి కమిటీని వేయాలని, కమ్యూటేషన్ కాలాన్ని 12 సంవత్సరాలకు కుదింపు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాలన్నారు. ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుంటోజు అంజయ్య, కెఎస్ఎన్ రాజు, తోకల సైదులు, అంకయ్య పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కోదాడ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ప్లాస్టిక్ రహిత వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పట్టణ ప్రముఖ వై ద్యులు జాస్తి సుబ్బారావులు కోరారు. పట్టణంలోని ఏఎంటీసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బయో డీగ్రేడ్ వస్తువుల స్టోర్‌ను వారు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యా వరణం కలుషితం అవుతుందని, దీనిని నివారించాలంటే ప్లాస్టిక్ రహిత వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ దిశగా ఏఎంటీసీ చేస్తున్న ప్రయత్నాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, అనంతారపు బ్రహ్మం, ఈదుల కృష్ణ య్య, రహీం, సంస్థ చైర్మన్ ఎండి షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జారీ, మార్కెటింగ్ సిబ్బంది ఉదయ్, ఆలీ, రామకృష్ణ, రామరాజు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 ప్రభాతవార్త



నారాయణపురం మండలం మర్రిగూడెంకు చెందిన లారీ డ్రైవర్ ఎల్లంకి శేఖర్‌గౌడ్ ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో ఆటోనగర్‌కు చెందిన ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బూడిద నందారెడ్డి సమకూర్చిన రూ.10 వేలను సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సుర్వి నరేష్, ముక్కర్ల లింగస్వామి, సుర్వి వెంకటేశం, ఎలిమినేటి రాజేందర్‌రెడ్డి, సుర్వి లింగమయ్య, మహేష్, వంటల మల్లేశం తదితరులున్నారు.

# డ్రగ్స్ అలవాటును విడిచి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి

చిట్యాల రూరల్, జూన్ 26 ప్రభాతవార్త




మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండలంలోని నేరడ గ్రామంలో న్యూ హోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే అనర్థాలు, అక్రమ రవాణాను తగ్గించే మార్గాలను గురించి ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి న్యూ హోప్ అసోసియేషన్ కౌన్సిలర్ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు డ్రగ్స్ అలవాటును విడిచిపెట్టి మెరుగైన జీవితాన్ని గడపడానికి ఆరోగ్యకరమైన మార్గాలను ఎంచు కోవాలని కోరారు. యువత మద్యపానం, మాదక ద్రవ్యాలకు బాని సలు కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీర్ ఎడ్యుకేటర్ కుమారస్వామి, స్వప్న, విజయ, నిషా, ప్రభాకర్, వెంకన్న, శ్రీను, అరుణ్, క్షత్రజ్ఞగౌడ్, గుర్రం భిక్షం, ఇద్దయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారడం లేదు : కొండమడుగు

బీబీనగర్, జూన్ 26 ప్రభాతవార్త



దేశంలో, రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా పేద ప్రజల బతుకులు మారడం లేదని, పేదల బతుకు దెరువు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సోయిలేకపోవడం దారుణమని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహ విమర్శించారు. సోమవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బీబీనగర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి 125 గంజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. బీబీనగర్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి అయినా పేదలకు అందించడం లేదన్నారు. జిల్లాలో భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందారి శ్రీరాములు, పొట్ట యాదమ్మ, ఎరుకల భిక్షపతి, ఎల్లంల సత్యనారాయణ, బందారు రాజు, బండి మల్లేశం, పాశం బాలయ్య, సిలువేరు రమేష్, సిద్దిని అన్నపూర్ణ, గోస్కొండ కల్పన, భద్ర గణేష్, అమ్మ, రాపోలు సునిత, కందుల నాగమని తదితరులున్నారు.

# కేంద్రం రద్దు చేసిన చేనేత పథకాలను పునరుద్ధరించాలి

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత రద్దు చేసిన చేనేత పథకాలన్నింటిని పునరుద్ధ రించాలని బిజెపి పార్లమెంటరీ సభ్యురాలు భారతి బెన్ దీరు భాయ్ షాల్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం పోచంపల్లి సహకార సంఘం లో చేనేత రంగ సమస్యల అధ్యయనం కోసం వచ్చిన ఆమెను కలిసిన నారాయణపురం మాజీ జెడ్పీటీసి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్ , మునుగోడు చేనేత సహకార సంఘం డైరెక్టర్ అవ్వారి భాస్కర్ లు చేనేత పథకాలపై వినతిపత్రం అందజేశారు. నేషనల్ హైండ్లూమ్ బోర్డు రద్దు చేశారని, నేషనల్ టెక్స్‌టైల్స్ బోర్డు రద్దు చేశారని, ఇలా అనేక సంక్షేమ బోర్డులను రద్దు చేయడం వల్ల చేనేతలు తీవ్రంగా నష్ట పోయారన్నారు. వెంటనే రద్దు చేసిన బోర్డులను పునరుద్దరించి చేనేతలను ఆదుకోవాలన్నారు.

## కొడుకును చూడడానికి వచ్చి తిరిగిరాని లోకాలకు వెళ్ళిన తల్లి

నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త



గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న తన కుమారుడిని చూసి తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ప్రాణాలుకోల్పోయిన సంఘటన సోమవారం మండలంలోని అదంకి నార్కట్‌పల్లి హైవేపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిరుగమలగిరి గ్రామానికి చెందిన బొడ్డు రమణ(30) భర్త విజయ్ కుమార్ నార్కట్‌పల్లి అద్దంకి హైవేపై గల గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని చూడటానికి వెళ్ళి తిరిగి తన స్వగ్రామానికి వెళ్ళడానికి రోడ్డు దాటుతుండగా నల్లగొండ నుండి వస్తున్న లారీ ఆమెను ఢీకొట్టగా రమణ అక్కడిక్కడే మృతి చెందగా ఆమె చేతిలో ఉన్న పాలు తాగే సంవత్సరం కూతురు స్వల్ప గాయాల పాల య్యింది. స్థానికులు వెంటనే స్పందించి చిన్నారిని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు తెలిపారు.

## భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త



బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ తవ్వకాల్లో భూములు కోల్పోతున్న 22 మంది బ్రాహ్మణ వెల్లెంల మరియు యల్లారెడ్డిగూడెం గ్రామాల రైతులకు సోమవారం నార్కట్‌పల్లి తహశిల్దార్ కార్యా లయంలో తహశిల్దార్, నాయబ్ తహశిల్దార్‌ల చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం చేస్తేనే బీఆర్ఎస్‌కు ఓట్లు

నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త




గత కొంత కాలంగా అమ్మనబోలు మరియు చుట్టుప్రక్కల 14 గ్రామాలను కలిపి గ్రామపంచాయితీలను కలిపి నూతన మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న అమ్మనబోలు మండల సాధన సమితి సభ్యులు సోమవారం అన్ని పార్టీల అధ్యక్షులతో మాట్లాడి నూతన మండలంగా ఏర్పాటు చేస్తేనే బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం గ్రామ ప్రజలు అన్ని పార్టీల నాయకులతో ఈ మేరకు ప్రకటించారు. అమ్మనబోలు మండల కేంద్రంగా 14 గ్రామపంచాయితీలతో కూడిన మండలాన్ని ఏర్పాటు చేస్తేనే బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తామని తీర్మానించారు.

## ప్రమాదవశాత్తు యువకుని మృతి

నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లికి చెందిన ఏళ్ళ మల్లేషం కుమారుడు ఏళ్ళ శివ ప్రమాదవశాత్తు లింగోటం చెరువులో తన స్కూటీతో సహ పడి పోయి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయినట్లు ప్రాథమిక విచా రణలో తెలిసినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి కేసు నమోదు చేసుకుని విచారణ జరుపనున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు తెలిపారు.

## నర్సింహా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : మాజీ ఎమ్మెల్యే పల్లా

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామ మాజీ సర్పంచు ముత్యాల నర్సింహా(90) మరణం ప్రజా సంఘాలకు తీరని లోటని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. నర్సింహా మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నారాయణపురం మాజీ సర్పంచు దేశిడి నరేందర్‌రెడ్డి, నాయకులు దుబ్బాక భాస్కర్, కురుమిద్దె శ్రీనివాసులు, చిలివేరు ఆంజనేయులు, కలకొండ సంజీవ, పొట్ట సత్యం, పల్లె మల్లారెడ్డి, పల్లె శేఖర్‌రెడ్డి, గాలయ్య, యాదిరెడ్డి, సత్తయ్య తదితరులున్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలి

చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త



ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పిలుపు మేరకు సోమవారం తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాల ముందు వేర్వేరుగా ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహాంగీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తులశ్రీశైలం, కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడ్డు అంజిరెడ్డి, రేష్మా, శ్రీశైలం, విక్రమ్, ఊషయ్య, గోశిక స్వామి, దాసు, ధర్మయ్య, సిపిఎం మున్సిపల్ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు. తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాలో సైదులు, బాలయ్య, నందీశ్వర్, సంజీవరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, పల్లె మధు, కొండె శ్రీశైలం, అలివేలు, బాలనర్సింహా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## శివ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎంపిపి

నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన యాళ్ళ మల్లేష్ కుమారుడు శివ అకాల మరణం చెందగా ఆయన మృతదేమానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వ రా వ ు ర్శ ిం చా ర ు నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు, గ్రామస్థులు. పాల్గొన్నారు.

## బస్సు చార్జీలను తగ్గించాలి


సంస్థాన్‌నారాయణపురం, జూన్ 26 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం నుంచి చౌటుప్పల్‌కు వెళ్లే ఇబ్రహీంపట్నం డిపో సర్వీసులో 10 కిలో మీటర్లకు రూ.30 చార్జీ వేయడం దారుణమని, వెంటనే దాన్ని రూ.20కు తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేయాలని టిడిపి మండల అద్యక్షులు ఏర్పుల సుదర్శన్ డిమాండ్ చేశారు.

## పొనుగోడు వాసికి డాక్టరేట్

గరిడేపల్లి,జూన్ 26 ప్రభాతవార్త





మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బోధ వేణుగోపాల్‌రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. కోనేరులక్ష్మయ్య ఫౌండేషన్ (కెఎల్ యూనివర్సిటీ) వారు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు సోమవారం డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. వేణుగోపాల్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ రహిత జనరేటర్ ఆధారిత పవనశక్తి వ్యవస్థ కోసం విద్యుత్ నాణ్యత సమస్యలను తగ్గించడం అనే అంశంపై పరిశోధన జరిపారు. కెఎల్ యూనివర్సిటీలోని ప్రొఫెసర్ డాక్టర్ సృజన, డాక్టర్ కె. నర్సింహరాజుల పర్య వేక్షణలో జరిపిన ఈపరిశోధనలో భాగంగా 3అంతర్జాతీయ జర్నల్స్ 2 పేటెంట్స్‌ను ప్రచురించారు. డాక్టరేట్ పొందిన వేణుగోపాల్‌రెడ్డిని కెఎల్ యూనివర్సిటీ వా రు ప్రత్యేకంగా అభినందించారు. పట్టణాల్లోనే కాదు పల్లెల్లో కూడా మట్టిలో మాణిక్యాలుంటారని డాక్టరేట్ సాధించిన వేణుగోపాల్‌రెడ్డి రుజువు చేశారని సూర్యాపే ట జిల్లా బిజెపి అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి అన్నారు. దేశాభివృద్ధిలో సమాజాన్ని చైతన్యపరచటంలో యువత ప్రధానపాత్ర పోషించాలని భావితరాలకు ఆదర్శం గా నిలవాలని వేణుగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రాజకీయ చైతన్యవంతమైన గ్రామం పొనుగోడులో పుట్టి అరుదైన ఘనత సాధించిన వేణుగోపా ల్‌రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా డాక్టరేట్ సాధించిన వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతు తన తండ్రి డాక్టర్ కావాలని కోరుకున్నారని గణితంపై ఆసక్తితో ఎంపిసి తీసుకుని ఎంచుకున్న రంగంలో డాక్టరేట్ సాధించిన తన తండ్రి కోరికను ఈవిధంగా తీర్చుకున్నాని తెలిపారు. వేణుగోపాల్‌రెడ్డి డాక్టరేట్ సాధించడం పట్ల ఎంపిపి పెండెం సుజాత, మాజి జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా బిజెవైఎం మాజి అధ్యక్షులు బోధ అరవిందరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొధ సైదిరెడ్డి, మచ్చపోతుల కృష్ణ, నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి, టిజెఎస్ హుజుర్‌నగర్ ఇన్‌చార్జి దొంతగాని శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నోముల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్, జూన్ 26 ప్రభాతవార్త :



నకిరేకల్ మండలం నోముల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా కందాల చిన్న సుగుణమ్మ, డైరెక్టర్ లుగా సామ సువర్ణ, రాచకొండ చంద్రమ్మ, మాచర్ల కీర్తన, గుండగోని సైదమ్మలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటిని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాస కర్ణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుడిపల్లి బాల నర్సయ్య, మాజీ ఎంపిటిసి రాచకొండ లింగయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ సామ సత్తిరెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాదిని సోమయ్య, నాయకులు సామ రవీందర్‌రెడ్డి, కందాల వెంకట్‌రెడ్డి, యానాల చంద్రారెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, పొట్టబత్తుల వెంకటేషం, మాచర్ల శివయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, పురం వీరయ్య, పగిళ్ళ వెంకన్న, యాస మహేష్‌లు అభినందించారు.

# రహ'దారుణం' .... ప్రయాణం నరకప్రాయం

**బీటీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు**

**వర్షం పడితే చాలు గుంతలమయం**

**గుంతల్లో నిలిచిన నీటితో ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు**





చిట్యాల రూరల్, జూన్ 26 ప్రభాతవార్త

గ్రామీణ రహదారులు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కంకర తేలి అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో ప్రయాణీకులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఏళ్లు గడిచినా గ్రామీణ రోడ్లకు మోక్షం మాత్రం కలగడం లేదు. కనీసం మరమ్మతు_లకు కూడా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి - పిట్టంపల్లి గ్రామాల రోడ్డు గుంతలమయంగా మారి అధ్వాన్నంగా తయారైంది. అలాగే చిన్నకాపర్తి - ఉరుమడ్ల గ్రామానికి వెళ్లే రోడ్డును మూడు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు వేయగా మిగిలిన సుమారు కిలోమీటర్ దూరం వరకు పనులు పూర్తి చేయలేదు. దీంతో రోడ్డు కంకర తేలి రోడ్డు గుంతలమయంగా మారింది. ఆయా గ్రామాల రోడ్లు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. బీటీ రోడ్డు లేక గ్రామస్తులు, వాహనదారులు సదరు రహదారుల వెంట ప్రయాణించాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. చిన్నకాపర్తి నుండి పిట్టంపల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్లు ఉంటుంది. ఈ రహదారి వెంట నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుండడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. అసలే వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షానికే రహదారిపై ఏర్పడిన గుంతలలో నీరు నిలిచి బురదమయంగా మారి తటాకాన్ని తలపిస్తుంది. దీంతో వాహనదారులు రాకపోకలు సాగించలేక పోతున్నారు. ఈ రోడ్డున నడవాలంటే పాదచారులు సైతం తీవ్ర అవస్థలు పడుతున్నారు.

గుంతలలో,
బురదలో వాహనాలు కూరుకుపోయి వాహనాలు మరమ్మత్తులకు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా మారిందని, వాహనాలు అదుపు తపి ్ప చోదకులు ప్రమాదాలకు గురై గాయాలపాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఆయా గ్రామాలకు వెళ్లే రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ రోడు ్డను బిటిగా మార్చితే మునుగోడు, చిట్యాల మండలాల్లోని పలు గ్రామాల ప్రజలకు ప్రయాణ దూరం తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ మార్గా ్గన్ని బీటీ రోడ్డుగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

**బీటీ రోడ్డును నిర్మించాలి: బోయపల్లి వెంకన్నగౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు, చిన్నకాపరి**

చిన్నకాపర్తి - పిట్టంపల్లి, చిన్నకాపర్తి - ఉరుమడ్ల గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లను బీటీ రోడ్డుగా మార్చి అభివృద్ధి పరచాలి. చిన్నపాటి వర్షం కురిసినా ఈ రోడ్డు చిత్తడిగా మారుతున్నాయి. ఈ గ్రామాల మధ్య మట్టి మార్గాన్ని బీటీ రోడ్డుగా ఏర్పాటు చేస్తే చిట్యాల మ ండలంతో పాటు మునుగోడు మండల ప్రజలకు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం



చేకూరుతుంది. ప్రస్తుతం ఈ రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడడంతో ప్రయాణీకులు నానా అవస్థలు ఎదుర్కొంటూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు కూడా తొందరగా మరమ్మత్తులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**ప్రజావాణిలో 62 ధరఖాస్తులు**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

సూర్యాపేట, జూన్ 26, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను ఇంచార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అదికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో అర్జీదారులు విన్నవించే సమస్యలను గుర్తించి అధికారులు తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సి ఒదిగా సంబంధిత శాఖల అదికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 62 దరఖాస్తులను స్వీకరించగా అందులో తాసిల్దార్ 22, ఆర్డిఓ సూర్యాపేట 07, డీఆర్డీఓ 04, పిర్యాదులుగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 29 పిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ సురేష్ కుమార్, ఇంచార్జి డిఆర్ఓ రాజేంద్రకుమార్, కోదాడ ఆర్డిఓ కిషోర్కుమార్, కలెక్టరేట్ ఏఓ శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎఫ్.ఎల్.సీ

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ పాటిల్ కలెక్టర్ హేమంత్‌కేశవ్**

సూర్యాపేట, జూన్ 26, ప్రభాతవార్త:



జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్దేశించి సమయానికి ఎఫ్ఎల్సీ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డిప్యూటి జిల్లా ఎన్నికల అధికారి పాటిల్ హేమంత్ కేవశ్ అన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈసీఐఎల్ ద్వారా జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాలను పటిష్టంగా ఎఫ్ఎల్సీ పూర్తి చేయడం జరిగిందని జూన్ 12 నుంచి 25 వరకు జరిగిన ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్సీ నిర్వహణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహించడం జరిగిందని, బ్యాలెట్ యూనిట్లు 25, 14, కంట్రోల్ యూనిట్లు 1948, వివి ప్యాడ్స్ 1915, జిల్లాకు రావడం జరిగిందని ఈ నెల 12 నుంచి 25 వరకు బ్యాలెట్ యూనిట్లు 24, 65, కంట్రోల్ యూనిట్లు 1941, వీవీ ప్యాడ్లు 18, 93 ఎఫ్ఎస్సీ చేశామని పరిశీలనలో బాగంగా బ్యాలెట్ యూనిట్లు 49, కంట్రోల్ యూనిట్లు 07, వీవీప్యాడ్స్ 22 లను డిపాల్ట్‌గా గుర్తించడం జరిగిందని డిప్యూటీ ఎన్నికల అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ రామలింగశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

మోత్కూరు ప్రభాతవార్త:



ప్రతీ సోమవారం శ్రీ రామలింగశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా గుట్టం చతైన్య కుమార్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గుట్టం అజయ స్వాతి చైతన్యకుమార్ రెడ్డి, గుట్టం కవిత లక్ష్మీనరసింహారెడ్డిల సౌజన్యంతో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ సోమవారం మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రిభువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మినరసింహారెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ గుర్రం కవిత, వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

మునగాల, జూన్ 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, బకాయి పడిన రెండు కరువు భత్యాల వాయిదాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పిఆర్‌సి కమిటీని వేయాలని, కమ్యూటేషన్ కాలాన్ని 12 సంవత్సరాలకు కుదింపు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాలన్నారు. ప్రత్యేకంగా పెన్షనర్స్‌కు డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలనా ్నరు. గతంలో రూ. 398 వేతనంతో పనిచేసి పదవీ విరమణ పొందిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి సర్వీస్‌ను, పెన్షన్‌ను లెక్కించాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ప్రతాపరెడ్డి, సంజీవరావు, రవి, వీరారెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, కెవిఎన్‌రెడ్డి, నర్సయ్య, భద్రాచలం, సరోజిని, లక్ష్మి, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కట్ట కృష్ణకు ఘన నివాళులు

బొమ్మలరామారం ప్రభాతవార్త:



మాజీ సింగల్ విండో చైర్మన్ మాజీ సర్పంచ్ మట్ట కృష్ణ గౌడ్ వర్ధంతిని సోమవారం ఆయన కుమారుడు కట్ట శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన వర్ధంతి నిర్వహించారు. గ్రామపెద్దలు, రాజకీయ నాయకులు, ఆయనకు పూలదండలు వేసి ఘన నివాళులు అరనఇపంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల కేంద్రానికి కట్ట కృష్ణ ఎంతో సేవ చేశారని, మండల ప్రతిష్ట జిల్లా వ్యాప్తంగా వ్యాపించారని, అనునిత్యం గ్రామ అభివృద్ధికి సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రెండుగదుల ఇందిరమ్మ ఇండ్లు

### ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే 2 లక్షల కొలువులు భర్తీ భట్టి విక్రమార్క

*చివ్వెంల, జూన్ 26, ప్రభాతవార్త:*
సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మున్యానాయక్ తండాలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా సూర్యాపేటలో పాదయాత్ర చేస్తున్న భట్టి విక్రమార్క సోమవారం ఉదయం మున్యానాయక్ తండాలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు, దామన్నకు గ్రామం మొత్తం ఎదురేగి వెళ్లి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వమే అప్పుడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు, వంద రోజులు పనికి వెళ్లే వారికి, నిరుపేద కూలీలకు ఏడాది రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన తొలిఏడాదే 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని స్పష్టంగా చెప్పారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా నిర్మించిన కాకతీయ కాలువ ఎక్స్ టెన్షన్ పేజ్ 2 కాలువ ద్వారా నీళ్లు వస్తున్నాయని చెప్పారు.



## ఆత్మకూరు(ఎం) తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*
ఇండ్లు స్థలాలు లేని పేదలకు ఇండ్లు స్థలాలు పంపిణీ చేయాలని, ఇండ్ల నిర్మాణానికి కేంద్రం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని వారికి మంజూరు చేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఆత్మకూరు(ఎం) తహసిల్దార్ కార్యాలయంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు వి.గోపాల్‌రెడ్డి, చేతివృత్తుల మండల కన్వీనర్ వేముల భిక్షం మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికి కుటుంబానికి 125 గజాల స్థలాన్ని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అనేక మంది లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌లు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పాటు మేజర్ గ్రామపంచాయతీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం చేసి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తుల దారుల మండల కన్వీనర్ వేముల భిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు వి.గోపాల్‌రెడ్డి, సీఐటీయూ మండల అధ్యక్షులు రచ్చ గోవర్ధన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మల్లెల శ్రీశైలం, తుమ్మల సత్యనారాయణరెడ్డి, ఏపూరి బుగ్గ రాములు, పొనగాని మల్లయ్య, జింకల శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ పట్టణంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*
నల్లగొండ పట్టణంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎన్నికలలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో ఇంటి స్థలం లేకుండా అద్దె ఇంట్లో ఉంటున్న నిరుపేదలు పెద్ద ఎత్తున నల్లగొండ తహశీల్దార్ కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ భూములను నామమాత్రం రేటుతో పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమలకు ఇస్తున్న ప్రభుత్వం కడుపేదరికంతో జాగడు స్థలం లేక ఆత్మ అభిమానం చంపుకొని జీవిస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుపడాలని అన్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమై మాయమైతున్న జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పేదవాళ్లకు ప్రభుత్వ భూములు పట్టాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. నల్లగొండలో 33 సర్వే నెంబర్ ప్రభుత్వ భూములు పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కొంత మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్‌లు కాకుండా అందరికి అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ రూమ్‌లు ఇవ్వవలసిన బాధ్యత ఈ ప్రభుత్వ మీద ఉన్నది. వెంటనే నిరుపేదలకు ప్రభుత్వ భూములలో పట్టాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం కింద నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, వి. లెనిన్, పి. సుజాత, ఎస్కె గౌస్య పార్వీరా నర్సాదా విజయ్, నసత్‌బేగం ఫాతిమా నీలా, సుజాత, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

*గరిడేపల్లి,జూన్ 26 ప్రభాతవార్త*
కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తున్నట్లు గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి అన్నారు. పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను ఆయన అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిందని, రా ష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఈవిద్యాసంవత్సరం నుంచి నోట్‌పుస్తకాలను కూడా ఉచితంగా అందచేస్తుందని తెలిపారు. కార్పో రేట్ విద్యకు ధీటుగా విద్యార్థులకు డిజిటల్ టెక్నాలజీతో విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చుతున్న ప్రభుత్వ పాఠ శాలల్లో పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు వాహనాల వేలం : సిఐ నజీర్‌పాషా

*మిర్యాలగూడ క్రైం, జూన్ 26 ప్రభాతవార్త*
మిర్యాలగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 27న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే వేలంలో రెండు ద్విచక్రవాహనాలు, ఒక ఆటోలకు వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాల్సిందిగా కోరారు.

## రైతు బంధు డబ్బులు రైతు రుణం వడ్డీకే సరిపోవడం లేదు

*నూతనకల్ 26 ప్రభాతవార్త*
రైతుల ఖాతాలో రైతు బంధు డబ్బులు అన్ని రైతు రుణం వడ్డీకే సరిపోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రైతు బంధు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎకరాకు రూ.5000 చొప్పున రైతు ఖాతాలో వేసి రైతు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతుబంధు డబ్బులు క్రాఫ్ లోన్ రుణం వడ్డీ కింద బ్యాంకులు జమ చేసుకుంటున్నాయని తెలిపారు. 2018 డిసెంబర్ 11వ తేదీ కన్నా ముందు లక్ష రూపాయల రుణం తీసుకున్న వారికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కేవలం 5 లక్షల మందికి 37 వేల లోపు రుణాలు తీసుకున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ చేయాలంటే సుమారు 25 వేల కోట్లు కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ఇచ్చినామని గొప్పగా చెప్పుకునే బదులు రైతులకు రుణమాఫీ వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసి రాష్ట్రంలో రైతాంగాన్ని అప్పుల బాధ నుండి విముక్తి కలిగించాలని కోరారు.



## పాత మత్తడి వాగునే కొనసాగించాలని కలెక్టర్‌కు రైతుల వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 15 ప్యాకేజీ కాలువ నిర్మాణంలో భాగంగా జాల చెరువు నుండి కుర్రారం చెరువుకు కొత్త కాలువ కాకుండా, పాతమత్తడి వాగునే కొనసాగించాలని, కాంట్రాక్టర్‌ల గురించి కాకుండా రైతుల భూములు లాక్కోవడం దారుణం అని, సోమవారం జాల, కొత్తజాల, సింగారం రైతులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*



ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో జిల్లా నలుమూలలనుంచి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చిన ప్రజల నుండి మొత్తం 60దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేయాలని సంబంధిత శాఖలను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ కాళిందిని, గృహ నిర్మాణ పిడిరాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: చిట్యాల రవిచంద్ర

*మోతె, జూన్ 26, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయియతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర అన్నారు. రాష్ట్ర బీజేపీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ, ఎంపీఓలకు గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మిక సంఘం మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని, కేటగిరి వైజ్‌గా జీతాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదబీమా 50 లక్షలు ఇవ్వాలని, అందరికీ గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలు , చెప్పులు, కొబ్బరినూనే ఇవ్వాలని కోరారు. రాజకీయ వేదింపులు ఆపాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చామని, ఈ డిమాండ్స్ పరిష్కారం



చేయకపోతే సమ్మెకు కూడా వెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి పెడ చెవిన పెట్టారని, తప్పని పరిస్థితుల్లో జూలై 5 నాటికి చర్చలకు పిలిచి పరిష్కారం చూపకపోతే జూలై 6వ తేదీ నుండి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మెకు వెళ్లవలసి వస్తుందని ప్రజలకు కలిగే ఇబ్బందులకి ప్రభుత్వమే బాద్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అయితబోయిన పరుశరాములు, గౌరవ సలహాదారు జలగంతిరపయ్య, వీరారెడ్డి, వీరయ్య, నవీన్, నాగమణి, సైదులు, గురవయ్య, చాంప్ల, బక్కయ్య, పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్ మండల ఎంఈవో సైదానాయక్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అంతేగాకుండా షూ, టై, బెల్ట్, యూనిఫారమ్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్మకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఏ మాత్రం లెక్క చేయకుండా అమ్మకాలు జరుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగానిలువు దోపిడి చేస్తున్నాయన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కొరకు వేసిన ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తిరుపతిరావు కమిటి రిపోర్ట్‌ను బహిర్గతం



చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి, రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి

*నేరేడుచర్లటౌన్ జూన్ 26 ప్రభాతవార్త*

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్ యంలో నేరేడుచర్ల తహసిల్దార్ వి.సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. పూర్తి స్థాయిలో ఇహెచ్‌ఎస్ అమలు చేయాలని, రెండవ పిఆర్‌సిని నియమించి 1.7.2023 నుండి అమలుపరిచి ఐఆర్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్నరెండు డిఆర్‌లు చెల్లించాలని, నెలల తరబడి ఈ కుబేర్ పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్రతినెలమొదటి తేదీ పెన్షన్లు ఇవ్వాలని, రూ.398ల కింద నియమించిన ప్రత్యేక ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇవా ్వలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ంలో 85శాతం సభ్యులుగా ఉన్నందున ప్రభుత్వ గుర్తింపు ఇవా ్వలని, జీవన వ్యయం పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కనిష్ట పెన్షన్ రూ.30వేలు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి,



ప్రధాన కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ, కోశాధికారి జి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షులు తెరేసా, పబ్లిక్ కార్యదర్శి ఎం.శ్రీరాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎండి.మొయినుద్దీన్, టి.శశికళ,

జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్స్ జి.రామస్వామి, వి.లక్ష్మారెడ్డి, కె.మల్లయ ్య, వై.లక్ష్మికా ంతమ్మ, కె.జయసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలో కురుమలకు పెద్దపీట

*ఆలేరు, జూన్ 26, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కురుమలకు పెద్దపీట వేస్తున్నారని ఆలేరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పత్తి వెంకటేష్, కుండే సంతప్‌లు అన్నారు. సోమవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్



కమిటీ నూతన పాలకవర్గం ప్రకటించిన సందర్భంగా డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ గొంగిడి మహేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 మందితో ప్రకటించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో కురుమలకు చీర ఎగ్గిడి అశోక్, మర్ల నాగరాజు, గుంటి శ్రీశైలంలకు 5 డైరెక్టర్ పదవులను గొల్ల కురుమలకు కేటాయించడంతో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆత్మ చైర్మన్ జెల్లీ నర్సింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య, చీమ్మి శివమల్లు, రామూర్తి పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలి

*మేళ్ళచెరువు జూన్ 26 ప్రభాతవార్త*




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రాంగణంలో సోమవారం జరిగిన జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల ప్రారంభ సభలో యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమలో పని చేసే ప్రతి ఒక్కరు విద్యుత్ భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలని, పరిశ్రమలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని, వర్షాకాల ంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. భద్రతా సూత్రాలు, ప్రమాదాల నివారణ, సూచనలు, సలహాలు, అవ గాహనకు చెందిన కరపత్రాలను విడుదల చేసి ప్రతి ఒక ్కరికి అందజేశారు. ఈ సభలో పరిశ్రమ అధికారులు శ్రీవా త్సవ్, డాక్టర్ నాగేశ్వరరావు, పంకజ్, వేణుబాబు, సూర్యనారాయణతోపాటు అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుంది

*ఆలేరు, జూన్ 26, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో స్తానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన పూర్తిస్థాయిలో అమలు నోచుకొని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ ప్రభుత్వం దరణి పార్డ్‌ను ప్రవేశపెట్టారని



విమర్శించారు. నేటి గ్రామాల్లో ప్రజల జీవితాల్లో ఏ మేరకు మార్పు తీసుకువచ్చారో అధికార పార్టీ నాయకులు తెలియజేయాలని అన్నారు. కొంతమంది అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరలేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులకే పథకాలు అందాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, కొంతం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి తారీకునే పెన్షన్ చెల్లించాలి

*ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం*



చివ్వెంల, జూన్ 26, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ప్రతి నెల తేదీనే పెన్షన్ అందజేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. సీతారామయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రెండు డీఆర్‌లను మంజూరు చేయాలని, కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని, రెండవ పీఆర్‌సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజంలో రిటైర్డ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు సరమైన సమయంలో పెన్షన్ రాకపోవడంతో కనీసం మెడిసిన్ తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అసోసియేట్ అద్యక్షులు రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాంబాబు, జిల్లా కోశాదికారి ఎస్కే హమీద్ ఖాన్, మండల అద్యక్ష కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కృపాకర్‌రెడ్డి, గట్ల సోమయ్య, సదాశివరావు, రామ్రెడ్డి, వీరభద్రయ్య, వీరయ్య, లింగారెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి కృషి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త*

నూతనంగా ప్రకటించిన తెలుగు యువత రాష్ట్ర కమిటిలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్ అలీ, గార్లపాటి శ్రీనివాసులును రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాంచందర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మాపై నమ్మకం ఉంచి నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా టిడిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.



# కామ్రేడ్ కృష్ణ ఆశయాలకై పోరాడుదాం

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త**



ప్రజా పంథా మార్గదర్శి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు డి.వెంకటకృష్ణ(డివికె) జూన్ 26-2022లో కాన్యన్సర్‌తో అమరత్వం చెందాడని అన్నారు. డివికె అలుపెరగని యోధుడు అని గుర్తు చేశారు. 1969లో లేబర్ డిపార్టుమెంట్‌లో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి విప్లవోద్యమంలోకి వచ్చాడు. ఎన్ని రాజకీయ దాడులైన భీకరంగా ఎదుర్కొన్నాడు. తాను నమ్మిన విధానాలపై ధృడంగా నిలబడ్డారు. అవకాశవాదం ప్రదర్శించలేదు. మాట తత్వంలోకి పార్టీని దిగజార్చిన దాని నుంచి బయటపడడానికి ఓపికగా కృషి చేశాడని అన్నారు. అత్యంత నిజాయితీగా ఆదర్శవంతంగా జీవితంలో రాజకీయాలలో విలువైన కమ్యూనిస్టు విప్లవకారునిగా నిలిచిన ఆయనపై నీలాప నిందలు వేసిన వాటన్నింటిని నిర్మాణ రీత్యా రాజకీయంగా ఎదుర్కొన్నాడు. ఉద్యమ క్రమంలో తాను భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు స్థాపన దగ్గర నుంచి దానికి సారధ్య బాధ్యతలు వహించారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తితో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, లింగయ్య, వెంకన్న, గంగమ్మ, వీరయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పే స్కేల్ కోసం పిఆర్సి కమిటీని నియమించాలి

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త**



ప్రభుత్వ పెన్షనర్లకు జూలై 1 నుండి ఇవ్వాల్సి కొత్త పే స్కేల్ కోసం వెంటనే పిఆర్సి కమిటీని నియమించి న్యాయం చేయాలని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పెన్షనర్లకు జూలై 1 నుండి ఇవ్వాల్సిన కొత్త పే స్కేల్ కొరకు వెంటనే పిఆర్సి కమిటీని నియమించాలని నగదు రహిత వైద్య సేవలు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా చూడడంతో పాటు హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ హాస్పటల్‌లో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. పెన్షన్ కమ్యూటేషన్ కాల పరిమితి 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు తగ్గించాలని రెండవ పిఆర్సి నియమించి మధ్యంతర భృతి విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రెండు డిఏలను వెంటనే చెల్లించాలని ప్రతి నెల మొదటి తేదిన పెన్షన్లు చెల్లించాలని కోరారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్ రాంప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి పులుసు పుల్లయ్య, కోశాధికారి సంపత్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్ ఒరుగంటి సత్యనారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు అంతయ్య, మల్లయ్య, రామచంద్రారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, దాసు, లింగయ్య, లలిత, లాలమ్మ, మాధవరావు, జాన్, కృష్ణారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**



దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని పాత గ్రామం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్‌రావు, బన్వరి నర్సయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ హాస్పటల్‌లో అమలు పరచాలని, పెన్షన్ కమ్యూటేషన్ కాల పరిమితి 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని, రెండవ పిఆర్సి నియమించి మధ్యంతర భృతి విడుదల చేయాలని పెండింగ్‌లో రెండు డిఏలను చెల్లించాలని ప్రతి నెల మొదటి తేదిన పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంఘంతో తక్షణమే ప్రభుత్వం ఉన్నతాధికారులతో చర్చలు జరిపి పరిష్కరించాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ రమణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మందడి పద్మారెడ్డి, మండల అసోషియేట్ అధ్యక్షులు మద్దూరి రాములు, కోశాధికారి పందిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, సారంగుల నర్సయ్య, ఎం.డి.రహ్మాన్ అలీ, దామోదరచారి, సత్తిరెడ్డి, రాంరెడ్డి, మల్లయ్య, అమృతరెడ్డి, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త**



భారత సామాజిక ప్రజాస్వామ్యాన్నికి మూల పురుషుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం మండల కేంద్రంలో బహుజన సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుడిగె మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో దళిత బహుజనులను అగ్రకుల పెత్తనం నుండి విముక్తి కోసం పాటు పడిన మహానుభావుడని అన్నారు. వెనకబడిన కులాల విద్యాభివృద్ధి కోసం కృషి చేశాడని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలని కోరిన మహానీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసి మెంబర్ దాసరి శ్రీను, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్, స్వేరో ఉపాధ్యక్షులు శోభబాయి, మండల అధ్యక్షులు కొమ్ము జయరాజ్, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి స్నేహితుల చేయూత

**శాలిగౌరారం 26 ప్రభాతవార్త**



మండలంలో రామానుజపురం గ్రామానికి చెందిన జట్టంగి వెంకన్న కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్‌లో ఇతను ఒక సభ్యుడు కావడంతో యూనియన్ అధ్యక్షుడు కొత్త వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ మిత్రులంతా కలిసి ఆర్థికసాయంగా భావిస్తూ తన భార్య పిల్లలకు రూ.25000 నగదు సోమవారం వారికి అందజేసి నివాళులర్పించారు. మిత్రుని కుటుంబానికి చేయూతగా నిలిచిన వీరిని చూసి గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

## ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**



ఈ నెల 29న నిర్వహించే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కందుకూరి లక్ష్మయ్య కోరారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 26, 27 తేదిలలో సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి సోలపూర్, తుల్జాపూర్, పండరిపూర్ విఠలాచార్య గుడి దర్శనాలకు వెళ్లి వచ్చే కార్యక్రమం ఉన్నందున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ సభ ఈ నెల 29న గురువారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గౌడ సంఘ భవన నిర్మాణానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహాయం

**ఆలేరు, జూన్ 26, ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రం కొలనుపాక, రాఘవపురం గ్రామాల్లో గౌడ కులస్తులకు ఆ సంఘ భవన నిర్మాణానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సోమవారం రోజున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కుల సంఘాలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం గౌడ కులస్తులు ఘనంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అద్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరావు, ఆలేరు ఎంపీపీ గందమల్ల అశోక్, ఎంపీటీసీ ప్రశాంత్, మండల నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రను జయప్రదం చేయండి

**మోతె, జూన్ 26, ప్రభాతవార్త:**



పీపుల్స్ మార్చ్ పాదయాత్రను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ నేడు మండలంలోని రాఘవాపురం స్టేజి పీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్ నుండి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ టీపీసీసీ అద్యక్షులు నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు బైరిశాలందర్‌గౌడ్, రానున్నారని, కావున సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అద్యక్షులు, ఉసర్పంచ్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలి


కట్ట మధు, నీలా రాంమూర్తి, ఆనగంటి మీనయ్య, మచ్చ సోమయ్య, బొల్లేపల్లి శ్రీను, షేక్ జానీ, గుర్రం ఏసు, జె.వెంకన్న, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లటౌన్ జూన్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 2014వ సంవత్సరంలో అధి కారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రైతులకు రూ.1 లక్ష రుణమాఫీ చేస్తామని ప్రకటించి నేటికి అమలు చేయలే దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 75లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. అనంతరం తహసిల్దార్ వాసిమర్ల సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, రైతుసంఘం నాయకులు కుంకు తిరపతయ్య,

# పెన్షనర్ల వైద్య బిల్లులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం చెల్లించాలి

## - కర్నాటి లక్ష్మినర్సింహారెడ్డి

మేళ్ళచెరువు జూన్ 26 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన ఉమ్మడి మండల స్థాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దార్ల సంఘ సమావేశంలో సంఘ అధ్యక్షులు కర్నాటి లక్ష్మినర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షన్‌దారుల అనారోగ్య హాస్పటల్ వైద్య బిల్లులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం చెల్లించాలని, పిఆర్‌సి సిఫారసులను అమలు చేసి ఇహెచ్‌ఎస్ అమలు చేయాలని, పెన్షనర్ల నుంచి కమ్యూనిటేషన్ ద్వారా 15 సంవత్సరాల మినహాయింపును 12 సంవత్సరాలకు మార్చాలని, రెండవ పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్ డిఆర్‌లు చెల్లించాలని, ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు అందజేయాలని, కనీస పెన్షన్ నెలకు రూ.30వేలు ఉండేవిధంగా చూడాలని కోరారు. తమ ప్రభుత్వపెన్షన్‌దారుల రాష్ట్ర స్థాయి సంఘంలో 2,086 మంది పెన్షన్‌దారులు ఉన్నారని, తమ సంఘానికి రాష్ట్ర సంఘంతోపాటు 33 జిల్లా శాఖలు, 262 మండల శాఖలు ఉన్నాయని ఇట్టి ప్రభుత్వ పెన్షనర్ల సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు సంఘంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇట్టి న్యాయమైన కోర్కెలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చే యాలని కోరుతూ


మండల రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావుకు వినతిపత్రాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో నేర్సకంటి బుచ్చయ్య, పూర్ణాచారి, షేక్ మస్తాన్, కాచిరాజు లక్ష్మినర్సింహారావు, పుల్ల య్య, వెంకటరెడ్డి, సుగుణమ్మ, ప్రతాప్‌రెడ్డి, నాగేశ్వరి, భ ద్రునాయక్, లతీఫ్, పసుపులేటి అంజయ్య తోపాటు అధిక సంఖ్యలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

# రానున్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట: సునీతరావు

ఆలేరు, జూన్ 26, ప్రభాతవార్త:

రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు సునీతరావు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ అవగాహన కార్యక్రమంకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూడుదల నగేష్ హాజరై, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ మహిళ సాధికారత 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతి ఎలక్ట్రికల్ స్కూటర్లను అందజేశామని, తెలంగాణ యువశక్తిని మేలుకొలిపే దిశగా రిజిస్ట్రేషన్ వెబ్ లింకుతో కూడిన ఎస్ఎంఎస్ పొందడానికి మిస్ కాల్ ఇవ్వాల్సిన నెంబర్ 7661899899 మొదటి మూడు బహుమతులు అందజేస్తామని తెలిపారు. పరీక్ష వచ్చే నెల జూన్ 2 తారీకున, 60 ప్రశ్నలు నిమిషాలు సమయం ఉదయం 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆన్లైన్‌లో పరీక్ష కొనసాగుతుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూన్ 1న ముగుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీఆర్ఎస్ నేతలు ఎంతో


గొప్పగా చెబుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని విమర్శించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు లేక నాణ్యమైన విద్య వైద్యం లేక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కుంబం అనిల్‌కుమార్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ చింతలపల్లి సునీత శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, నీలం వెంకటస్వామి, మల్లెల శ్రీకాంత్, అజయ్, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

### విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

కేతేపల్లి, జూన్ 26, ప్రభాతవార్త:

పీపుల్స్ మార్చ్ సిఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క ప్రజల సమస్యలపై చేస్తున్న పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గంలోని కేతేపల్లి మండలంలో గత ఐదు రోజులుగా పాదయాత్రను విజయవంతం చేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు మరియు అశేషంగా కాంగ్రెస్ పార్టీ అభిమానంతో కేతేపల్లి మండల ప్రజలు ఎంతో ప్రేమగా స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని సూర్యాపేట జిల్లాలోకి పంపించడం జరిగింది. కేతేపల్లిలో ఉన్నన్ని రోజులు మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య కుమారుడైన వేదాస్ శ్రీధర్ కుమార్ ఆధ్వర్యంలో అంతా తానే ముందుకు నడిపించిన వారికి మా కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరుస్తున్నాము.మరియు కార్యకర్తలు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాము. టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంపిపి పేరుమల్లశేఖర్, సింగిల్ విండో చైర్మన్ బొల్లా వెంకట్‌రెడ్డి, కంపసాటి శ్రీను, కోట పుల్లయ్య, భయ్యా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న హాలియా ఎస్సై క్రాంతి కుమార్

గుర్రంపోడ్, జూన్ 26, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండలం, కొప్పోలు గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు చింతల శంకర్ గత సంవత్సరం కబడ్డీ టోర్నమెంట్‌లో చెయ్యికి గాయం కావడడం జరిగింది. అట్టి చెయ్యికి సంబంధించిన ఆపరేషన్ చేసినప్పుడు రాడ్లు వేయడం జరిగింది. ఇప్పుడు అట్టి రాడ్లను తీయడానికి సర్జరీ నిమిత్తం రూ. 35వేల ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న హాలియా ఎస్ఐ క్రాంతి కుమార్ వెంటనే స్పందించి అట్టి 35వేలు నేను భరిస్తానని హామీ



ఇవ్వడం జరిగింది. వెంటనే లీలావతి హాస్పిటల్ డాక్టర్ అయినటువంటి విజయ్ కుమార్‌తో మాట్లాడి బెస్ట్ ట్రీట్‌మెంట్ చేయిస్తున్న సందర్భంగా కొప్పోలు కబడ్డీ క్రీడాకారుల మరియు కుటుంబ సభ్యులు తరపున ఎస్సై క్రాంతి కుమార్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### -జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆనందం కోశాధికారి ఈదులకంటి భీష్మారెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమ వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకుపోయి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మోహన్‌రెడ్డి అదనపు కలెక్టర్‌ను కోరారు. అనేక సమస్యలను ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించినట్లుగానే తమ సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో భువనగిరి యూనిట్ అధ్యక్షులు తాడూరి కిష్టయ్య, కార్యదర్శి పులిపలుపుల మల్లేశం, యూనిట్ మాజీ అధ్యక్షులు గడ్డం నరసింహారెడ్డి, ఏ.లక్ష్మయ్య, మాణిక్యమ్మ, టీ.చంద్రయ్య, నరసింహాస్వామి, బీ.సత్యనారాయణ, కే.గోపాల్, టీ.మల్లయ్య,ఉన్నారు.

# ప్రభుత్వం బలహీన వర్గాలపై చిన్నచూపు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ముదిరాజ్‌లకు,బలహీన వర్గాలకు టిఆర్ఎస్ క్షమాపణ చెప్పేవరకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలో ఇందిరా భవన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఒక్క సామాజిక ముదిరాజ్ వర్గాన్ని విమర్శించడం దీనిని అందరూ తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.మహిళ గవర్నర్‌ను కించపరచడం ఇదివరకే చూశామని,మంత్రి వర్గంలో ఉన్నత వర్గాలలో 5 శాతం ఉన్న వారిలో 10 మంది ఉన్నారన్నారు.60 శాతం ఉన్న బలహీన వర్గాల ఉన్న వారిలో కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు.దేశంలో బిసి యాక్షన్ ప్లాన్ అమలుచేయాలని రాష్ట్రం ఏమైనా ఉందా అంటే ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు.కేవలం పది శాతం వారికి మాత్రమే లక్ష ఆర్థిక సాయం చేస్తాడట అని అన్నారు.ఉన్నత వర్గాలలో రిజర్వేషన్ కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరణ చేశారన్నారు.మరి బలహీన వర్గాల కోసం ఎందుకు సవరణ చేయట్లేదన్నారు.కనీసం 40 శాతం రిజర్వేషన్లు పెం చాలని,కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించడం గురించి బిఆర్ఎస్‌లో చలనం లేదని అన్నారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు అది శ్రీనివాస్,గిరి నాగభూషణం,బండ శంకర్,రాజేందర్,మన్సూర్,మ ధు,తదితరులు పాల్గొన్నారు.



# తొలి ఏకాదశికి ముస్తాబు అవుతున్న గీతా మందిరం

నాగార్జున సాగర్, జూన్26, (ప్రభాతవార్త):

తొలి ఏకాదశి పర్వదినానికి పైలాన్ కాలనీ గీతా మందిరం సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ ఆలయానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు వస్తూ ఉంటారు. ఏకాదశి పర్వదినం రోజున ఈ గీతా మందిరంలో గీత జెండా ఆవిష్కరణతో ప్రారంభమై హోమము, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగ సమయంలో గీతా మందిరం నుండి చిన్నారులు జ్యోతి ప్రమిదలను పట్టుకొని ర్యాలీగా అయ్యప్ప స్వామి గుడి వరకు వెళ్తారు. ఈ ర్యాలీ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఆలయంకు వచ్చే భక్తులు తమ కోరిన కోరికలు తీరుతున్నాయని నమ్మకంతో ఎక్కువ సంఖ్యలో వచ్చి ఇక్కడ పూజలు నిర్వహిస్తుంటారు. నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తులు ఎక్కువ సంఖ్యలో ఇక్కడ ఉన్న పుట్టకు వచ్చి పాలు పోసి పూజలు కూడా నిర్వహిస్తుంటారు. ఈఆలయ ప్రాంగణం మొత్తం కూడా పచ్చని చెట్ల తోటి ఎంతో అహ్లాదకరంగా ఉంటుంది.పెద్దిరాగిచెట్టు : గీతా మందిరంలో ఉన్న రాగిచెట్టుకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పూజలు నిర్వహిస్తుంటారు. ఈ చెట్టు సుమారు 60ఏళ్ళ నాటిదని





భావిస్తుంటారు. ప్రకృతి సౌందర్యానికి మరింత వన్నె తెచ్చేలా వివిధ రకాలైనటువంటి మొక్కలు ఇక్కడ ఉన్నాయి. పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలు కూడా ఉన్నాయి. గీతా మందిరంలో ప్రతిరోజు పూజలురామకృష్ణ గీతా మందిరం వ్యవస్థాపకులుగీతా మందిరంలో అయ్యప్ప స్వామి దేవస్థానం, శివాలయం ఉన్నాయని ఇక్కడ స్వామివారికి ప్రతిరోజు పూజ నిర్వహిస్తుంటాం. పండుగలు ప్రత్యేక సందర్భాల్లో భక్తులు కూడా ఎక్కువ సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. గీతా మందిరం నిర్మాణం 60 ఏళ్ళు పైనే ఉంటుందని అన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## -జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి

భువనగిరి, (ప్రభాతవార్త) :



రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆనందం కోశాధికారి ఈదులకంటి భీమ్మారెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమ వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకుపోయి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మోహన్‌రెడ్డి అదనపు కలెక్టర్‌ను కోరారు. అనేక సమస్యలను ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించినట్లుగానే తమ సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో భువనగిరి యూనిట్ అధ్యక్షులు తాడూరి కిష్టయ్య, కార్యదర్శి పులిపలుపుల మల్లేశం, యూనిట్ మాజీ అధ్యక్షులు గడ్డం నరసింహారెడ్డి, ఏ.లక్ష్మయ్య, మాణిక్యమ్మ, టీ.చంద్రయ్య, నరసింహస్వామి, బీ.సత్యనారాయణ, కే.గోపాల్, టీ.మల్లయ్య, తదితరులు ఉన్నారు.

# ఘనంగా లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

## -తెలంగాణ శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ క్రైం, జూన్ 26 (ప్రభాతవార్త)

సమాజసేవల్లో లయన్స్‌క్లబ్ సభ్యులు ముందుంటారని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వైష్ణవిగ్రాండ్ హోటల్‌లో లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా జరిగిన లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ, లయన్స్‌క్లబ్ తరుణ్, లయన్స్‌క్లబ్ భాస్కర కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలకు తాను సంపూర్ణంగా సహకరిస్తానన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. లయన్స్‌క్లబ్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసిన ఘనత ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సేవా కార్యక్రమాలతో మిర్యాలగూడకు పేరు తేవాలన్నారు. ఏరియా జేటీఎ టీడర్ భీమయ్య జగిని నూతన మిర్యాలగూడ తరుణ, భాస్కరక్లబ్ అధ్యక్షులుగా కర్నాటి రమేష్, వెంకటేశం, జి.చంద్రకళలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షులు అనంతరెడ్డి, భాగ్యలక్ష్మి, రవిందర్‌రెడ్డి, పిడిజిలు ఎం.రామానుజాచార్యులు, కెవిన్ ప్రసాద్, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, మాశెట్టి శ్రీనివాస్(డైమండ్), మాశెట్టి గీత, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, రంగా శ్రీధర్, మురహరి, కొంతం కృష్ణారెడ్డి, డాక్టర్ ముప్పా రామారావు, సాధినేని శ్రీనివాస్‌రావు, పయిడిమర్రి నర్సింహారావు, ఎంఇఓ బాలాజీనాయక్, బిక్కి నరేందర్‌బాబు, రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి రంగ లింగయ్య, ఉపాధ్యక్షులు గుడిపాటి శ్రీనివాస్,





మాజీ అధ్యక్షులు ధనమల్లయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ జర్నలిస్ట్ ఖాజాహమీదొద్దీన్, టియుడబ్ల్యుజె జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి అస్లాంలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

తుర్కపల్లి, (ప్రభాతవార్త) :



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ మండల ఉపాధ్యక్షులు కందుకూరు వేణు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు కళాశాలలో, స్కూల్స్ నందు అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంలను నియంత్రణ చేయాలని, ప్రభుత్వ స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ దీనిపై తగిన చర్యలు తీసుకుని పేద విద్యార్థులకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కట్కూరి గణేష్‌గౌడ్, కార్యదర్శి సాయినిఖిల్, ఎస్ఎఫ్ఎస్ రాజు, అరవింద్, సంయుక్త కార్యదర్శి గోకుల మధు, పాముల రాజు, ఆకుల దుర్గాప్రసాద్, ఆకుల భాను, భరత్, నితిన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణోత్సవ కార్యక్రమంతో నాణ్యతమైన విద్య అందుతుంది

వలిగొండ (ప్రభాతవార్త):

పట్టణోత్స వ కార్యక్రమంలో నాణ్యమైన విద్య అందుతుందని డీఈఓ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ నోత్స వ కార్యక్రమం పట్టణాలలో ఏవిధంగా జరుగుతుందో ఎ ిరశీల నకు రావడం జరుగుత ందని అన్నారు. విద్యార్థులకు విద్య ప్రమాణాలు మెరుగుపడ్తాయని, ఈ కార్యక్రమ ంలో రాష్ట్రం అంతట జూలై 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. రీడింగ్ పెంపొందించాలని, ఈ కా ర్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. మోడల్ స్కూల్స్‌లో హాస్టల్‌లో మెనూ ప్రారంభించడానికి విద్యార్థుల సంఖ్యల పెరిగిన తరువాత ప్రారంభిస్తాం అన్నారు. ఉన్న విద్యార్థులకు ప్రస్తుతం కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు మెనూ అందిస్తామని అన్నారు. యూనిఫామ్స్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు పెరిగితే వారికి కూడా అందుబాటులో ఉంచాం అని, ఉపాధ్యాయ సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ప్రధానపాత్ర పోషించాలి

మిర్యాలగూడ క్రైం, జూన్ 26 (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత భాగస్వామ్యం పెంచాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణు‌గోపాల్‌రెడ్డితో కలిసి ఉపాధ్యక్షులుగా సికిందర్‌కు నియామ కపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు వగిడి రామలింగయ్యయాదవ్ మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టను పెంపొందించడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఆ దిశగా యువ నాయకత్వం పనిచేయాలని కోరారు. అనంతరం పట్టణ ఉపాధ్యక్షులు సికిందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నటువంటి సేవ గుర్తించి పదవి లభించిందని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, జానీ, యూత్ అధ్యక్షుడు ఆజారుద్దీన్, మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు గౌస్, బంటు శ్రీను, మస్తాన్‌పాషా, జానిరెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, శరత్, ఇమ్రాన్, శేఖర్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, (ప్రభాతవార్త) :



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దొనికెనా బాల నరసయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐలయ్య సహకారంతో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, ఓబీసీ సెల్ రామగోని వెంకటేష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి -సీఐటీయూ

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి మండల పరిధిలోని అర్హులైన వారికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నెరవేర్చకుండా కాలం వెళ్ళదీస్తున్నారని, స్థలం ఉంటే రూ.3లక్షలని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని అన్నారు. కట్టిన డబుల్‌బెడ్‌రూం డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రూ.3లక్షలు కాకుండా రూ.5లక్షలు రూపాయలు నగదు రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు లేని పేదలందరికి 120 గజాల స్థలమును ఇవ్వాలని, గతంలో పట్టా సర్టిఫికేట్ ఉన్న వారికి ఇంటి స్థలములను కేటాయించాలని స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని



అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు మొత్తం ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బుగ్గ లక్ష్మయ్య, షాహిద్‌అలీ, ప్రకాష్, సిద్దులు, వంశీ పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా జివిలికలపల్లి శ్రీనివాస్ ఎన్నిక

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కేంద్రంలో గల మదర్‌డైరీ పాల సొసైటీ చైర్మన్‌గా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జివిలికలపల్లి శ్రీనివాసును ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను డైరెక్టర్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి సునంద

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని దాసిరెడ్డిగూడెంలో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం జిల్లా పంచాయతీ అధికారిని సునంద సందర్శించి నూతన భవనం నుండి కొనసాగుతున్న పరిపాలన ఏ విధంగా జరుగుతుందో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, ఎంపీఓ మజీద్, కార్యదర్శులు శ్రీనివాస్, స్నేహలత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ మాధురి చంద్ర ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ

రాజాపేట ప్రభాతవార్త:



ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి చంద్ర చల్లూరి గ్రామంలో గడపగడపకి నరేంద్ర మోదీ పథకాలని వివరిస్తూ ప్రజల ఉద్దేశాన్ని తెలుసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేశారు. అయితే ఈ కార్యక్రమంలో నీతో పాటు మేము సైతం అంటూ తన కోసం వారి సమయాన్ని పూర్తిగా కేటాయించి తనకి సపోర్ట్‌గా నిలబడి దేశం, ధర్మం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని, అలాంటి పార్టీలో ఒక్క రోజైనా పనిచేస్తాం అంటూ ప్రచారంలో పాల్గొన్న తన పదవ తరగతి స్నేహితురాల్లు లక్ష్మి, స్వాతి, నాగలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాధవి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో 2003 -2004వ సంవత్సరంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా చనిపోయిన మిత్రులకు నివాళులు అర్పించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ప్రత్యేకంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరవేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరినొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి సునంద


వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని దాసిరెడ్డిగూడెంలో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం జిల్లా పంచాయతీ అధికారిని సునంద సందర్శించి నూతన భవనం నుండి కొనసాగుతున్న పరిపాలన ఏ విధంగా జరుగుతుందో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, ఎంపీఓ మజీద్, కార్యదర్శులు శ్రీనివాస్, స్నేహలత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి దంపతులు, మాజీ మంత్రిలను కలిసిన ఆలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం

రాజాపేట ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలులను సోమవారం నూతనంగా నియమి తులైన మార్కెట్ కమిటీ పాలకవర్గం కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందించి, మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, బొందుగులకు చెందిన డైరెక్టర్ మల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల బంద్ విజయవంతం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మౌళిక వసతులు కల్పించాలని విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాం వెంటనే ఇవ్వాలని, అధిక ఫీజులు నివారించాలని, మూతబడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, గ్రామంలోని ఏబీవీపీ నాయకులు పాఠశాల బంద్‌ను పాటించారు. ఈ కార్యక్రమంలో మారుపాక కరుణాకర్, వడ్డేపల్లి అమర్నాథ్, నార్కట్‌పల్లి నరేందర్, నిమ్మల విష్ణు, కొమ్ము మచ్చగిరి, బిజేవైఎం ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2002 -2003) సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న స్నేహితుడు బత్తిని మల్లేష్ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకుని తనతో పాటు 10వ తరగతి చదువుకున్న మిత్రులు వైద్య సహాయం కొరకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేశారు. తమ తోటి మిత్రుడు పూర్తిగా కోలుకుని ఆయువు ఆరోగ్యాలతో గతంలో మాదిరిగా తమతో కలిసి తిరాలని ఆకాంక్షిస్తూ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా స్నేహితులు తవిటి హరిబాబు, గట్టు శేఖర్, పోతగాని శ్రీను, శామల మల్లేష్, ఇంద్రపల్లి మహేష్, జోగు నరేష్, మల్లం సతీష్, పరకాల సతీష్, ఎండీ పాషుర్, కసరబోయిన మల్లేష్, రాచమల్ల రవికుమార్, కోంగరి పరుష రాములు, తదితరులు ఉన్నారు.

## జూలై 2న మండల సర్వసభ్య సమావేశం ఎన్నికలు

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజాపేట మండల శాఖ సర్వ సభ్య సమావేశం మండల శాఖ ఎన్నికలు రాజాపేటలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుందని మండల శాఖ సోమవారం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర బాధ్యులు హాజరు కావాలని, సకాలంలో సభ్యులు హాజరు కావాలని మండల కార్యవర్గం కోరారు.

# మాదక ద్రవ్యాలు లేని తెలంగాణను నిర్మిందాం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని నాగార్జున కళాశాలలో, మిషన్ పరివర్తన, నాషాముక్త భారత్ అభియాన్ ద్వారా సోమవారం అంతర్జాతీయ మాదవ ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భముగా ర్యాలీని గోడప్రతులు కరపత్రములు, సంతకముల సేకరణ, ఎన్.జి కళాశాల చౌరస్తాలో మానవహారం నిర్వహించి మొదలగుకార్యక్రమములను అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం 1985 మాదక ద్రవ్యాల చట్టం ప్రకారం, అక్రమ రవాణాచేస్తే 20 సంవత్సరాలు జైలు శిక్ష, 2లక్షల జరిమానా విధించడం జరుగుతుందని మత్తు,గంజాయి మరియు మత్తు ఇంజెక్షన్‌లకు యువత బానిస కాకూడదని వాటి వల్ల దుష్పలితాలు వుంటాయని వారిలో రోగ నిరోధక శక్తి క్షీణించడం జరుగుతుందని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కెవి కృష్ణవేణి మాట్లాడుతూ ప్రపంచములో ఎక్కువ యువకులు కల్గిన మన దేశంలో సుమారు 14కోట్ల వరకు ఆదాయం గంజాయి, మత్తు ఇంజెక్షన్‌ల ద్వారా సమకూరుతుందని దీనిని అరికట్టాలంటే, యువతి, యువకులు వాటి పట్ల మౌనానిన వీడండి, తెలుసుకోవడం, మాట్లాడడం ద్వారా అవగాహన కల్పించాలని ఎవరైనా వీటి బారిన పడిన వారి కోసం డి అడిక్షన్ సెంటర్‌ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మన



జిల్లాలో న్యూహోప్ స్వచ్ఛందసంస్థ చిట్యాలలో ఉచిత డి అడిక్షన్ సెంటర్‌ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వాటి సేవలను వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చాణక్య అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎక్సైజ్ నల్లగొండ, నిహారికా మెడికల్ ఆఫీసర్, పట్టణ సిఐ నాగదుర్గాప్రసాద్, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సిడిపిఓ నిర్మల, మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖ, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్, మునగాల నాగిరెడ్డి, శ్రీహరి, వెంకట్‌రెడ్డి, నాగార్జున కాలేజీ వైస్ ప్రిన్సిపల్ మునీర్, పిడి మల్లేష్ యాదవ్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నమిలలో తోటి మిత్రుల ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని నమిల గ్రామంలో ఇటీవల కాలంలో భువనగిరి సాయిబాబా తండ్రి భువనగిరి మైసయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సాయిబాబా తోటి మిత్రులు అయిన 2004-2005 ఎస్ఎస్‌సి బ్యాచ్ వారు కలిసి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో చామకూర శేఖర్‌రెడ్డి, పులి రాజ, కొత్త రాంరెడ్డి, డొంకన స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

## -సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:

గుండాల రెవెన్యూ శివారులోని సర్వే నెంబరు 168లో గల 28 ఎకరాల సాగుకు అనువైన ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు పంచాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపు మేరకు సీపీఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలు ప్రభుత్వ భూములు తమకు పంచాలని డిమాండ్ చేస్తూ గండాల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం సుమారు గంటసేపు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దెపురం రాజు మాట్లాడుతూ.. పేదలకు భూములు పంచటానికి మనసు రాని రాష్ట్ర ప్రభుత్వం, మండల అధికార యంత్రాంగం భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ కబ్జాలు క్రయవిక్రయాలకు పాల్పడుతుంటే చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్




వెంటనే స్పందించి సాగుకు పనికి వచ్చే ప్రభుత్వ భూములకు భూమిలేని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని, లేనియెడల భూ పంపిణీ చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేగంటి ఎల్లయ్య, కాసరబాద సత్తయ్య, ఇందకంటి యాదగిరి, కుంచాల రాంరెడ్డి, భీస్మాచారి, తోట్ల రాజు, సైదమ్మ, సుగుణ శంకరమ్మ, మంజుల, చైతన్య, పాండమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

మోతె, జూన్ 26, ప్రభాతవార్త:



మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు ఎంపీటీసీ పోటు ఉషారాణి వెంకటేశ్వర్లు మనవడు వహీం మొదటి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో యానభై మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్లు కంబాక్స్‌లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేష్, ప్రధానోపాధ్యాయులు బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు శ్యామ్ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు రవిగౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

త్రిపురారం,26జూన్,ప్రభాతవార్త:



మండలంలో ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన పలు బాదిత కుటుంబాలను సోమవారం ట్రైకార్‌చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్,ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలు పరామర్శించారు. మండలంలోని కూన్యతండా, కాన్యతండా, బొర్రాయిపాలెం గ్రామాలలో ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన ఇస్లావత్ కూన్య,మొండికత్తి సిద్దయ్య ,తదితర బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్,ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి పరామర్శించి ,కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి వెంట డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, సర్పంచ్ సుశీల్ నాయక్, నాయకులు రాయినబోయిన వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు రవినాయక్, దేవ్‌సింగ్, లక్మా మంగత నాయక్, జానపాటి మధు యాదవ్,తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ పుల్కరం నీలయ్య మృతి బాధాకరం

చింతపల్లి,26జూన్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ పుల్కరం నీలయ్య మృతి బాధాకరం అని మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరావు అన్నారు.చింతపల్లి గ్రామానికి చెందిన నీలయ్య సోమవారం అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన మృతదేహానికి యాదగిరిరావు నివాళులర్పించి,మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నీలయ్య మృతి బాధాకరం అని,ఆయన కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, మండల కమిటి సభ్యులు వింజమూరు నరసింహా, గుండ్లపల్ల ఇద్దిరాములు, మొక్తాల పుల్లయ్య, విద్యార్థి సంఘం నాయకుడు వట్టికోటి శ్రీకాంత్, వెంకటేశ్, ఇద్దమ్మ,కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చింతపల్లి,26జూన్,ప్రభాతవార్త:

పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ కులస్తులపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు చింతపల్లి మండల తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల శాఖ ఆగ్రహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలివద్ద అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి డప్పులతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ముక్తల శేఖర్, జిల్లా నాయకులు చెనమోని రాములు హాజరై మాట్లాడుతూ అమవరవీరుల స్థూపం వద్ద ఓ మహిళ సంక్షేమ పథకాలు అందడంలేదని ప్రశ్నిస్తున్న క్రమంలో న్యూస్ కవర్ చేస్తున్న జర్నలిస్టు అయిన అజయ్‌కి సంబందించిన కెమెరాను లాక్కొని కులం పేరుతో అసభ్యపదజాలంతో దూషించిన కౌశిక్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఆయనను వెంటనే ఎమ్మెల్సీ పదవినుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రంలోని ముదిరాజ్‌లంతా ఏకమై పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మడగొని శంకర్, రెడ్డిగోని పెద్దయ్య, కటామోని శ్రీశైలం,ధనరాజ్, సైదులు,శంకర్,సతీష్,పరమేష్,పాపారావు, పెద్దయ్య, మల్లయ్య, మాస్,తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: డిఎస్‌పి వెంకటగిరి



**మిర్యాలగూడ క్రైం, జూన్ 26 ప్రభాతవార్త**

యువత డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు మందులకు దూరంగా ఉండాలని మిర్యాలగూడ డిఎస్‌పి వెంటగిరి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సోమవారం టూటౌన్ పోలీసుల అధ్వర్యంలో విద్యార్థులు యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వినియోగించిన, సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాలీలో యువత విద్యార్థులు, స్వచ్చంద సంస్థలు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొనగా వారి చేత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాఘవేంద్ర, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు నర్సింహులు, రాంమూర్తి, శివతేజ, రాంమూర్తి, ఎక్సైజ్ ఎస్ఐ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ దీపక్ థివారీ**



**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ థివారీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుండి 85 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో 59 రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి 3, జిల్లా అటవీ శాఖ 3, విద్యాశాఖ 5, నీటిపారుదల శాఖ 2, జిల్లా పంచాయతీ 5, సర్వే ల్యాండ్ 2, ఐసీడీస్, యువజన శాఖ, ఎస్‌సీ కార్పొరేషన్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహేందర్‌రెడ్డిని కలిసిన నూతన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని మినిష్టర్ కోటర్స్‌లో ఎమ్మెల్యే నివాసంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్రం బ్యాంకు చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని నూతనంగా ఏర్పడిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి -డీసీపీ రాజేష్






**భువనగిరి, ప్రభాతవార్త :**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్‌చంద్ర అన్నారు. సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మాదక ద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల వలన జీవితాలు అంధకారమవుతున్నాయని, వాటి దుష్ప్రభావాల వలన పట్టణ కేంద్రాల నుండి గ్రామీణ కేంద్రాల వరకు మాదక ద్రవ్యాల వినియోగం, వ్యసనాల పట్ల నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి తెలియజేస్తూ అవగాహన కల్పించారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ .. గంజాయి వంటి మత్తు పదార్థాలను పండించడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం తప్పని తెలుపుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారు దొంగతనాలు, అత్యాచారా లు, హత్యలు చేయడానికి కూడా ఆస్కారం ఉందని, అంతేకాకుండా చదువుల్లో వెనుకబడడం, కుటుంబంలో కలహాలు, సమాజంలో వీరికి, వీరి కుటుంబానికి గౌరవం లేకుండా జరుగుతుందని, ఎవరు కూడా ఇలాంటి వ్యసనాల జోలికి పోవద్దని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మహిళా శిశు సంక్షేమ అధికారి జీ.స్వప్నపూర్ణ మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల వినియోగం, అక్ర రవాణాకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతున్నదని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని అంతర్జాతీయ సమాజాన్ని సాదించాలనే లక్ష్యంతో అందరి సహకారం బలోపేతం చేయాలనే సంకల్పానికి ఐక్యరాజ్య సమితి పాటిస్తున్నదని తెలియజేస్తూ మాదకద్రవ్యాల నిషేధంపై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. అదేవిదంగా ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్యలు మాట్లాడుతూ .. యువతన మత్తు పదార్థాల భారిన పడకుండా ముందుకెళ్ళాలని సూచించారు. జిల్లా ఉప వైద్యాధికారి డా.యశోద మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల భారిన పడిన వారికి జిల్లా ఆసుపత్రిలో కౌన్సిలింగ్ ఇస్తూ వారి ప్రవర్తనలో మార్పురావడానికి ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ శశికళ, సీనియర్ అసిస్టెంట్ సోమేష్, నరేష్, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి





**పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు, వాచ్‌లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కు అనుమతి లేదు**

**జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: జులై 1న నిర్వహించే గ్రూప్ 4పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహనతో సమర్థవంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో గ్రూప్ 4 పరీక్షా కేంద్రాల రూట్ అధికారులు, ఛీఫ్ సూరిండెంట్లు, లైజన్ అధికారులతో గ్రూప్4 పరీక్షల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు 188 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 53123 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జులై 1న జరిగే పరీక్షలు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్, వాచ్‌లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కు అనుమతి లేదు పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్‌ఫోన్‌లు వాచ్‌లు, క్యాలుక్‌లెటర్‌లు, బ్లూటూత్, పెన్‌డ్రైవ్‌లు, హియరింగ్ ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించాలన్నారు. అభ్యర్థులు షూ ధరించి రావద్దని, చెప్పులు ధరించి రావాలని అన్నారు. అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు కూడా సెల్‌ఫోన్ అనుమతించవద్దని అన్నారు. పరీక్ష కేంద్రంలోని ఐడి కార్డు, హాల్‌టికెట్ లేకుండా అభ్యర్థులను ఎవ్వరిని అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో కనీస వసతులు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, ప్యాన్‌లు,ఫర్నిచర్ టాయిలెట్, సిసి కెమెరాలు పనితీరును పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులకు బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. పరీక్షా సమయం ముగిసే 15 ని.ల ముందు అభ్యర్థి ఎడమ వెలి ముద్ర నామినల్ రోల్‌పై తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ జీరాక్స్ కేంద్రాలు మూసి వేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో అధనపు ఎస్‌పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, ఆర్‌డిఓలు చెన్నయ్య, గోపిరాం నాయక్, డిఎస్‌పిలు, రూట్ ఆఫీసర్‌లు, లైజన్ అధికారులు, ఛీఫ్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను ఆహ్వానించిన విసి

**నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త :** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయానికి రావాలని ఆహ్వానిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను ఆహ్వానించారు



విశ్వవిద్యాలయ ఉపకులపతి సిహెచ్ గోపాల్ రెడ్డి మరియు ఓఎస్‌డి ప్రొ.అఉవాల రవిలు సోమవారం ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగ ఆకలుసుకుని ఆహ్వానించారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూన్ 26 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొ ని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.